PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 213 | విజయవాడ, సోమవారం 6 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 6 March 2023 | Rs

విద్వేష రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధిపై దృష్టి

- రిటైర్ట్ ఐఎఎస్ టి గోపాలరావు హితవు

లోపలి పేజీలో..

భావోద్వేగ.. బైబై!

- ఎగ్జిబిషన్ మ్యాచ్‌తో సానియా వీడ్కోలు
- సానియా నామస్మరణతో మార్మోగిన ఎల్బీ స్టేడియం
- తరలివచ్చిన సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు

లోపలి పేజీలో..

నిరంకుశత్వం వైపు తీసుకెళ్లొద్దు

దర్యాప్తు సంస్థల దుర్వినియోగం మానండి

గవర్నర్ వ్యవస్థను రాజకీయాలకు వాడొద్దు

ప్రధానికి కెసిఆర్‌సహా 9 మంది ప్రతిపక్ష నేతల లేఖ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తోందని పేర్కొంటూ ప్రతిపక్షాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ రాశాయి. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (బిఆర్ఎస్), పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ (టిఎంసి), ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ (ఆప్), బీహార్ మంత్రి తేజస్వి యాదవ్ (ఆర్‌జెడి), జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా (ఎన్‌సి), కేంద్ర మాజీ మంత్రి శరద్ పవార్ (ఎన్‌సిపి), మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే (శివసేన), ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ (ఎస్‌పి) సంయుక్తంగా ప్రధానికి లేఖ రాశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల్ని కాలరాస్తోందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.. దేశం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశత్వం వైపు పయనిస్తోందని, ప్రతిపక్షాలపై ఇలాంటి చర్యలు నిరంకుశత్వమేనని విమర్శించారు. భారత్ ఇంకా ప్రజాస్వామ్య దేశమేనని నమ్ముతున్నామని, ప్రజాతీర్పును గౌరవించాలని ప్రతిపక్ష నేతలు లేఖలో పేర్కొన్నారు. "భారతదేశం ఇప్పటికీ ప్రజాస్వామ్య దేశమని మీరు అంగీకరిస్తారని మేము ఆశిస్తున్నాము. ప్రతిపక్ష నేతలపై కేంద్ర సంస్థల దుర్వినియోగం మనం ప్రజాస్వామ్యం నుంచి నిరంకుశ పాలనకు మారినట్లు సూచిస్తోంది. ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సిబిఐ ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టు చేసింది. ఢిల్లీ పాఠశాల విద్యలో సంస్కరణలు తెచ్చిన మనీష్ సిసోడియా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆయన అరెస్టు ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ కక్షకు ఉదాహరణగా పేర్కొనబడుతుంది. నిరంకుశ బిజెపి పాలన భారతదేశ ప్రజాస్వామ్య విలువలకు ముప్పుగా ఉందని ప్రపంచం భావిస్తోంది" అని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతలపై కేంద్ర ఏజెన్సీలు దాడులు

"శారదా చిట్ ఫండ్ కుంభకోణంలో కాంగ్రెస్ మాజీ సభ్యుడు, ప్రస్తుత అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మపై, నారద స్టింగ్ ఆపరేషన్ కేసులో టిఎంసి మాజీ

మిగతా 5లో

అస్తవ్యస్తంగా ఆర్థికం

దేశవ్యాప్తంగా క్షీణిస్తున్న ప్రజల కొనుగోలు శక్తి

- వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం
- తగ్గుతున్న ఉత్పత్తి రంగం
- పెరుగుతున్న నిరుద్యోగం

'భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగమిస్తోంది. భారతీయ వినియోగదారులు, ఉత్పత్తిదారులు భవిష్యత్తు పట్ల ఆశాజనకంగానూ, విశ్వాసంగానూ ఉన్నారు. దీనినుండి ప్రపంచ దేశాలు స్ఫూర్తిని పొందాలి. ఈ సమావేశంలో పాల్గొంటున్న వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అదే సానుకూల దృక్పథాన్ని అందించగలరని మేం ఆశిస్తున్నాం. ప్రపంచ వృద్ధిలో స్థిరత్వాన్ని, నమ్మకాన్ని సాధించాలంటే అదొక్కటే మార్గం.'

ఫిబ్రవరి 24వ తేది జరిగిన జి-20 దేశాల ఆర్థిక మంత్రుల, సెంట్రల్ బ్యాంకు గవర్నర్ల సదస్సులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన సందేశం ఇది!



న్యూఢిల్లీ : ప్రధాని ఆ మాటలు చెప్పి పది రోజులు గడవకముందే వాల్‌స్ట్రీట్ జర్నల్ తాజాగా దానికి పూర్తి భిన్నమైన కథనాన్ని ప్రచురించింది. భారత ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా తగిందని, దీని ప్రభావం ఉత్పత్తులపై పడుతోందని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే ఈ నిర్ధారణలు చేయడం గమనార్హం. వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన కథనం ప్రకారం... సెప్టెంబర్ నెలతో ముగిసిన త్రైమాసికంలో దేశ వార్షిక ఆర్థిక (ఇయర్ ఓవర్ ఇయర్) వృద్ధి 6.3 శాతం కాగా, తాజాగా విడుదల చేసిన డిసెంబర్ గణాంకాల ప్రకారం 4.4 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. తయారీ రంగంలో క్షీణత కొనసాగుతున్న ఫలితంగానే వృద్ధి రేటు గణనీయంగా తగ్గింది. ప్రజల కొనుగోలు రేటు గణనీయంగా తగ్గడం కూడా వృద్ధి గణాంకాలపై తీవ్ర ప్రభావం చూపింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్ నెలలో 8.8 శాతం ఎక్కువగా ప్రజలు దేశ వ్యాప్తంగా ఖర్చు చేశారు. అయితే, తాజాగా విడుదలైన డిసెంబర్ గణాంకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ పెరుగుదల కేవలం 2.1 శాతమే! అంటే, సెప్టెంబర్‌తో పోలిస్తే ప్రజల కొనుగోలు శక్తి తగ్గింది. గత ఏడాది (2021) డిసెంబర్‌లో 10.8 శాతంగా ప్రయివేటు వినియోగం నమోదు కాగా, 2022 డిసెంబర్ మాసాంతానికి 2.1 శాతం మాత్రమే నమోదైంది. జిడిపిలో 60 శాతం దాకా ఈ రంగం నుండే రావాల్సి ఉందని, అది పుంజుకోకపోగా తగ్గుతుండడం ఆందోళనకరమని పేర్కొంది. కొనుగోళ్లు లేకపోవడం ఉత్పత్తి కార్యక్రమాలపై ప్రభావం చూపుతోందని, నిరుద్యోగానికి, ఉపాధి రహితస్థితికి కారణమవుతోందని వాల్‌స్ట్రీట్ జర్నల్ విశ్లేషించింది.

ఎందుకీ స్థితి?

'అధిక ధరలతోపాటు వడ్డీ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కరోనా సంక్షోభం తరువాత గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి ఆశించినంతగా మెరుగుపడలేదు. పట్టణాలు, నగరాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. దీనికి తోడు కరోనా కాలంలో ఇచ్చిన అనేక సబ్సిడీలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఇది ప్రజలకు భారంగా మారింది' అని 'వాల్‌స్ట్రీట్' విశ్లేషించింది. 2021 మే నెల నుండి ఇప్పటి వరకు రిజర్వు బ్యాంకు పలు దఫాలు వడ్డీ రేటు పెంచిన విషయం తెలిసిందే. ఏప్రిల్ నెలలో మరో 0.25 పాయింట్లను పెంచే అవకాశం ఉందని, ఈ మేరకు ఇప్పటికే కసరత్తు జరుగుతోందని పేర్కొంది. దీనితో కలుపుకుంటే వడ్డీ రేట్లు 6.75 శాతానికి చేరుకుంటాయని, ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారుతోందని తెలిపింది. దిగుమతులు తగ్గడం కూడా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతోందనడానికి నిదర్శనమని వివరించింది.

మరింత క్లిష్టం...

ప్రభుత్వం చెబుతున్న మాటలు ఎలా ఉన్నప్పటికీ రానున్న రోజుల్లో ఆర్థిక వ్యవస్థ మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్ హెచ్చరించింది. వాతావరణ మార్పుల కారణంగా వేసవి కాలం తీవ్రంగా ఉండనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతోపాటు ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని ప్రస్తావించింది. వడగాల్పులు ఉధృతంగా ఉండడంతో ఆర్థిక కార్యకలాపాలు మరింతగా క్షీణించనున్నాయని అంచనా వేసింది.

హెచ్చరించిన వామపక్షాలు

దేశ వ్యాప్తంగా ప్రజల కొనుగోలుశక్తి పడిపోతుండడం, నిరుద్యోగం పెరుగుతుండడంపై వామపక్షాలతోపాటు, పలువురు ఆర్థిక నిపుణులు కేంద్ర ప్రభుత్వాన్ని కొంతకాలంగా హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచడానికి చర్యలు తీసుకోవాలని వారు చేసిన సూచనలను కేంద్రం ఏ దశలోనూ పట్టించుకోలేదు. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి వడ్డీ రేట్లు పెంచడమే మార్గం కాదని, ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాలని చేసిన సూచనలను కూడా కేంద్రం పెడచెవిన పెట్టింది.

పారిశ్రామికాభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందా?

రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

పారిశ్రామికాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? అని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ప్రశ్నించారు. ఆదివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికాభివృద్ధికి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మెట్ ఏ విధంగా తోడ్పడుతుందో చెప్పాలన్నారు. రూ.13.41 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ప్రభుత్వం ప్రకటించిందని, 2024 ఎన్నికల ముందు గ్రౌండ్ అయ్యే పరిశ్రమలు ఎన్ని? అందులో పెట్టుబడులు ఎంత? ఉపాధి ఎంత? అనే విషయాలను స్పష్టం చేయలేదని తెలిపారు. ఒప్పందాల్లో గ్రీన్ హైడ్రో ప్రాజెక్టులు రూ.8.5 లక్షల కోట్లువి ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టులను ఎక్కడైనా మన దేశంలో ప్రారంభించారా? కనీసం డిపిఆర్ ఉందా? ఎన్ని సంవత్సరాలకు డిపిఆర్ వస్తుందో చెప్పగలరా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంబానీ పవర్ ప్రాజెక్టు కోసం 15 సంవత్సరాల క్రితం కృష్ణపట్నం వద్ద కేటాయించిన ఐదు వేల ఎకరాల్లోనూ, అదానీకి రుషికొండ వద్ద పది మెగావాట్ల డేటా సెంటర్‌కు కేటాయించిన 280

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ఎకరాల్లోనూ నేటికీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. అయినా, 400 మెగావాట్ల డేటా సెంటరుకు అదానీతో ఒప్పందం చేసుకోవడంలో పరమార్థం ఏమిటో చెప్పాలన్నారు. 45 వేల ఎకరాల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టడానికే ఎంఒయులు జరిగాయని భావించవచ్చా? అని పేర్కొన్నారు. అదానీతో జరిగిన గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, జన్‌కో ఒప్పందాలను రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం రద్దు చేసుకుంటుందో? లేదో? చెప్పాలని నిలదీశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ప్రతి సభలో చెప్పిన జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రత్యేక హోదాపై ఎందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో పోట్లాడడంలేదో చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా వస్తే అనేక రాయితీలు వస్తాయని, పరిశ్రమలు వాటంతట అవే వస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని ఏకైక భారీ పరిశ్రమ అయిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడడానికి కేంద్రంలోని బిజెపికి వ్యతిరేకంగా ఎందుకు పార్లమెంట్‌ను స్తంభించేవిధంగా కృషి చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆరు సుగర్ ఫ్యాక్టరీలు, ఐదు భారీ కాంపొజిట్ జూట్ మిల్లులు, డెయిరీలు, ఫెర్రో ఎల్లాయీస్ పరిశ్రమలను మూసివేసి, వేలాది మందిని రోడ్లుపైకి నెట్టడం పారిశ్రామిక అభివృద్ధా? అని నిలదీశారు. కార్మిక చట్టాలను రాష్ట్రంలో అమలు చేయకుండా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికులకు జీతాలు పెంచకుండా ఉండడం పారిశ్రామిక అభివృద్ధి? ఎలా అవుతుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగస్వాములైన కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందని దుయ్యబట్టారు. వీటికి వ్యతిరేకంగా రానున్న కాలంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ పాల్గొన్నారు.

అవినాష్‌రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసులు

- నేడు హైదరాబాద్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- కడపలో హాజరుకు భాస్కర్‌రెడ్డికి తాఖీదు

లోపలి పేజీలో..

క్యూబా, పాలస్తీనాలకు సంఘీభావం

- ఐప్సో తీర్మానం
- ముగిసిన జాతీయ మహాసభ
- నూతన నాయకత్వం ఎన్నిక

తొందరపాటుతో ముందుకెళ్లలేం

- సావధానంగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం : మంత్రి అంబటి

ప్రజాశక్తి- పోలవరం (ఏలూరు)

పోలవరం ప్రాజెక్టు విషయంలో తొందరపాటు నిర్ణయాలతో ముందుకెళ్లలేమని, ప్రజాప్రయోజనం దృష్ట్యా సావధానంగా పూర్తి చేస్తామని రాష్ట్ర భారీ జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణంపై అధికారులతో చర్చల అనంతరం నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సీజన్‌లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాదని, అగాదాలు పూడ్చడానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి మరింత సమయం పడుతుందని చెప్పారు. వైబ్రో కంప్రెక్షన్ పనులకు ఎక్కువ కాల వ్యవధి పడుతుందని, ఆ తర్వాత ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్, ఎగువ, దిగువ కాపర్ డ్యాములను ఆదివారం ఆయన పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాపర్ డ్యాములు పూర్తి చేసిన తర్వాతే డయాఫ్రమ్ వాల్ నిర్మించాలన్నారు. కానీ, గత టిడిపి ప్రభుత్వం దానికి విరుద్ధంగా పనులు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి 400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని, ఆ ప్రభుత్వ తప్పిదం వల్ల ఏర్పడిన ఆగాదాలు పూడ్చడానికి రూ.200 కోట్లు అదనంగా ఖర్చవుతున్నాయని చెప్పారు. వ్యయం ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. 41.15 కాంటూర్ లెవెల్ పరిధిలోని నిర్వాసితులందరికీ పరిహారం అందే విధంగా కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రావాల్సి ఉన్నాయని, కేంద్రానికి అభ్యర్థనలు పంపామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్ చొరవతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుండి రూ.మూడు వేల కోట్లు ఖర్చుపెట్టారని, ఆ నిధులను కేంద్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుతం రూ.1800 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని చెప్పారు. ఇప్పటికే రూ.366 కోట్లు విడుదల చేసిందని, మిగిలిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని తెలిపారు. వైబ్రో వైబ్రో కంప్రెక్షన్ పనులకు 48 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమని, ఇప్పటికే

మిగతా 5లో



సమావేశంలో మాట్లాడుతున్న వైవి.సుబ్బారెడ్డి

విశాఖలో మళ్లీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన

- వలంటీర్లతో పట్టభద్రులను తీసుకొచ్చి సమావేశం

ప్రజాశక్తి - విశాఖపట్నం

విశాఖలో అధికార పార్టీ నేతలు, వలంటీర్లు ఎన్నికల కోడ్‌ను అతిక్రమించారు. వలంటీర్లను ఎన్నికల విధులకు ఉపయోగించరాదని ఎన్నికల అధికారి చెప్పినా అది మాటకే పరిమితమైంది. సీతమ్మధారలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో వైసిపి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఆదివారం ఆత్మీయ సమావేశం పేరిట ఓ కార్యక్రమం తలపెట్టారు. ప్రతి వలంటీరు తమ పరిధిలోని పట్టభద్రులను ఈ సమావేశానికి తీసుకురావాలని జివిఎంసి 16వ వార్డు వైసిపి కార్పొరేటర్ మొల్లి అప్పారావు పేరిట వాట్సాప్‌లో మెసేజ్‌లు వెళ్లాయి. దీంతో సుమారు 150 మంది వలంటీర్లు, పట్టభద్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. టిటిడి చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి దీనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాసనమండలి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి ఎంవివి.సత్యనారాయణ, వైసిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, సీతంరాజు సుధాకర్ పాల్గొనారు. వార్డు వలంటీర్లను ఉపయోగించి పట్టభద్రులతో సమావేశం నిర్వహిస్తున్నారని ఆదివారం ఉదయమే ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ జిల్లా ఎన్నికల అధికారి మల్లికార్జునకు ఫిర్యాదు చేశారు. సమావేశాన్ని అడ్డుకోవాలని కోరారు. అయినప్పటికీ ఆ దిశగా చర్యలు కానరాలేదు.

లీజు అందని 'బంగారు' రైతులు

- చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోన్న జియో మైసూర్ సంస్థ

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

జొన్నగిరిలో సాగుతున్న బంగారు మైనింగ్ పనులు

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారం తవ్వకాల కోసం జియో మైసూర్ సంస్థకు భూములు ఇచ్చిన రైతులకు లీజు డబ్బులు అందడం లేదు. భూములు తీసుకున్న తర్వాత ఐదు సంవత్సరాలకు సంబంధించి లీజు మాత్రమే ఆ సంస్థ చెల్లించింది. ఇంకా 11 సంవత్సరాల లీజు బకాయి ఉంది. తవ్వకాలు ప్రారంభం కాలేదనే పేరుతో లీజు చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తూ వచ్చింది. నెల రోజుల నుంచి తవ్వకాలు ప్రారంభమైనా లీజు బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. దీంతో, రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గోల్డ్ మైనింగ్ ద్వారా టన్ను మట్టి నుంచి 1.5 నుంచి 2 గ్రాములు బంగారం ఉత్పత్తి అవుతుంది. మట్టి నుంచి ముడిసరుకును వేరుచేసి ఇతర ప్రాసెస్ పనులు పూర్తి చేయడానికి రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోంది. తుగ్గలి, మద్దికెర మండలాల్లో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ 2004లో నిర్ధారించింది. దీంతో, మైనింగ్ రంగంలో విదేశీ పెట్టుబడులకు కేంద్రం అనుమతి ఇచ్చిన తర్వాత 2005లో జియో మైసూర్ సంస్థ తుగ్గలి మండలం జొన్నగిరిలో గోల్డ్ మైనింగ్ నిర్వహణకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకుంది. అప్పటి వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో ఇందుకు అనుమతులు మంజూరయ్యాయి. 2014లో ఇందుకు సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభించింది. 2006లో 700 మంది రైతుల నుంచి 1500 ఎకరాలను లీజుకు తీసుకుంది. ఎకరాకు ఏటా రూ.18,500 లీజు చెల్లించడానికి ఒప్పుకుంది. తొలి మూడేళ్లు రైతులకు సక్రమంగానే లీజు చెల్లించింది. ఆ తర్వాత నుంచి లీజు చెల్లించడం మానేసింది. రైతులు పెద్ద ఎత్తున ఒత్తిడి చేయడంతో గత దసరాకు రెండు సంవత్సరాల లీజు మొత్తాన్ని చెల్లించింది. ఆ తర్వాత నుంచి మళ్లీ లీజు చెల్లించడం లేదు. బంగారం మైనింగ్ కోసం తీసుకున్న భూములకు లీజు చెల్లింపులో ఇంత జాప్యం జరుగుతున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం సోలార్, విండ్ ఎనర్జీ కోసం భూములిచ్చే వారికి ఏడాదికి రూ.30 వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్తుండడం గమనార్హం.

రైతుల నుంచి భూముల కొనుగోలు

మొత్తం 1500 ఎకరాల్లో 150 ఎకరాలను రెండు నెలల క్రితం కొనుగోలు చేసింది. ఎకరా ఒక్కంటికీ రూ.13 లక్షలు చెల్లించింది. మిగతా 1350 ఎకరాలకు సంబంధించి 630 మంది రైతులకు లీజు చెల్లించడం లేదు. జియో మైసూర్ పేరు మీద లీజు

మిగతా 5లో

వదంతులు సృష్టించిన

తమిళనాడు బిజెపి అధ్యక్షుడిపై కేసు

చెన్నై : ఉత్తరభారతం నుంచి వచ్చి తమిళనాడులో పనిచేస్తున్న కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ సోషల్ మీడియాలో వదంతులు సృష్టించిన బిజెపి తమిళనాడు అధ్యక్షుడు కె.అన్నామలైపై చెన్నై సిటీ పోలీస్ సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సిసిబి) ఆదివారం కేసు నమోదు చేసింది. మతం, జాతి, భాష ఆధారంగా రాష్ట్ర ప్రజలు, వలస కార్మికుల మధ్య శత్రుత్వం, ద్వేష భావం, ఘర్షణలు సృష్టించడానికి ప్రయత్నం చేసినందుకు అన్నామలైపై ఐపిసిలో నాలుగు సెక్షన్ల కింద సిసిబి సైబర్ క్రైమ్ డివిజన్ కేసు నమోదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. వలస కార్మికులపై దాడులు జరుగుతున్నాయంటూ నకిలీ క్లిప్పింగ్‌లతో తప్పుడు కథనాలు ప్రసారం చేసినందుకు దైనిక్ భాస్కర్ ఎడిటర్, జర్నలిస్ట్ మహమ్మద్ తన్వీర్, బిజెపి బాధ్యులు ప్రశాంత్ ఉమ్రావ్, సుగమ్ శుక్లాలపైనా తమిళనాడు పోలీసులు కేసులు నమోదు చేశారు.

వలస కార్మికులపై అధికార డిఎంకె ఎంపీలు నీచమైన వ్యాఖ్యలు చేశారంటూ శనివారం అన్నామలై వివాదాస్పద ట్వీట్లు చేసిన సంగతి తెలిసిందే.

‘సాగునీటి’కి 15 శాతం బడ్జెట్

- ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వద్దు
- ‘పోలవరం’పై ఢిల్లీకి ప్రతినిధుల బృందం
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని సిపిఐ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. ‘రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులు-స్థితిగతులు, బడ్జెట్ కేటాయింపులు’ అనే అంశంపై సిపిఐ ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. సిపిఐ రాష్ట్ర కార్యాలయమైన దాసరిభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై తమ పార్టీ ఈ నెల 13 నుంచి 22 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిందన్నారు. ప్రాజెక్టుల పనులు, నిర్వాసితుల సమస్యలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, సాచివేత ధోరణి తదితర సమస్యలు తమ బృందం దృష్టికి వచ్చాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తోస్తున్నాయని ఆయన విమర్శించారు. పోలవరంపై ప్రతినిధుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఐక్యంగా ఒత్తిడి తేవాలని కోరారు.

టిడిపి నాయకులు, జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను జగన్ సర్కారు నిర్లక్ష్యం చేసిందని, పురుషోత్తమపట్నం, పట్టిసీమ పనులు బూజు పట్టాయని తెలిపారు. డయాఫ్రమ్ వాల్ మరమ్మత్తులపై జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ఎంపిలు ఉన్నా రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగలేదని, ఢిల్లీలో వారేం చేస్తున్నారని నిలదీశారు. పోలవరంపై ఢిల్లీ కేంద్రంగా త్వరలో జరిగే సమావేశానికి అఖిలపక్ష రైతు సంఘాలు, పార్టీల నేతలు తరలిరావాలని కోరారు.

సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ పెట్టుబడుల కంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు ముఖ్యమన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూడా సమ్మిట్ నిర్వహించిన్నట్లయితే బాగుండేదని సూచించారు. ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, రాయలసీమ ప్రాజెక్టులకు మోకాలు అడ్డుపెడుతోందని విమర్శించారు. దీనిపై నిలదీయాల్సిన రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి దాసోహమవ్వడం సిగ్గుచేటన్నారు. ప్రజా ఉద్యమాలు, ప్రజా చైతన్యం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ తులసిరెడ్డి గోదావరి, కృష్ణా నదుల పరివాహక ప్రాజెక్టుల స్థితిగతులపై వివరించారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడంలేదని మండిపడ్డారు. అన్నమయ్య, ఫించా ప్రాజెక్టులు నిర్వహణా లోపం వల్లనే కొట్టుకుపోయాయని విమర్శించారు.

పోలవరం ప్రాజెక్టును బ్యారేజ్‌గా మార్చారని రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు యెర్నేని నాగేంద్రనాథ్ అన్నారు. ఎపి రైతు సంఘం నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ సమైక్య పోరాటాతోనే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి కృషి చేయాలని కోరారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపైనా జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రముఖ విశ్లేషకులు టి.లక్ష్మీనారాయణ విమర్శించారు. సిపిఐ యాత్రలో వచ్చిన అంశాలను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు వివరించారు. ఈ కార్యక్రమంలో సాగుదారుల సంఘం అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, వివిధ రైతు సంఘాల నాయకులు తోట ఆంజనేయులు, కొలనుకొండ శివాజి, పువ్వాడ సుధాకర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఇప్పటం రోడ్డే ఎందుకు కనిపిస్తోంది?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వేల కిలోమీటర్ల రోడ్లు పాడైనా పట్టించుకొని ప్రభుత్వానికి ఇప్పటం రోడ్డు మాత్రమే ఎందుకు కనిపిస్తోందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో మరోసారి ఇళ్ల కూల్చివేతపై ఆదివారం ఆయన ట్విట్టర్‌లో స్పందించారు. మంచి పనికోసం వెనకడుగు లేకుండా పోరాడితే దాన్ని పట్టుదల అంటారని, కసితో కూల్చడమే లక్ష్యంగా పనిచేస్తే దానిని సైకోతత్వం అంటారని విమర్శించారు. ‘మీరు ఎలాగూ మారరు, ప్రజలే మిమ్మల్ని మార్చేస్తార’ని ముఖ్యమంత్రి జగన్‌ను ఉద్దేశించిన ఆయన పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కీలకమైన కేసుల విషయంలో ఎంతో వర్క్ చేయాల్సి వచ్చేదని, కొన్ని కేసుల విషయంలో కొంతమంది సహాయం తీసుకోవాల్సి వచ్చిందని జస్టిస్ సి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. ఇటీవల రిటైర్ అయిన సందర్భంగా విజయవాడ లబ్బీపేట లోని శేషసాయి కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జస్టిస్ ప్రవీణ్‌కుమార్ దంపతులకు ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా వారిని గజమాలతో సత్కరించారు. తన గురించి చాలా మంది చాలా గొప్పగా చెప్పారని, ఆ వ్యాఖ్యలు ఎల్లప్పుడూ తన మనసులో ఉంటాయని జస్టిస్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె సురేష్‌రెడ్డి, జస్టిస్ ఎన్ జయసూర్య, జస్టిస్ సుబ్బారెడ్డి సత్తి, ఎపిస్టేట్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ గంటా రామారావు, ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షులు ముప్పాల సుబ్బారావు, వర్కింగ్ ప్రెసిడెంట్స్, ఐఎఎల్ సభ్యులు, జిల్లా కోర్టుల న్యాయమూర్తులు న్యాయవాదులు ప్రభృతులు హాజరయ్యారు.

రూ.9.57 లక్షల కోట్ల ‘విద్యుత్’ పెట్టుబడులు

- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ విప్లవం రాబోతుందని ఇంధన శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. విశాఖపట్నంలో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సు నేపథ్యంలో ఉన్నతాధికారులతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ రంగంలో 9.57 లక్షల కోట్లకు సంబంధించి 42 ఎంవోయులు జరిగాయని పెద్దిరెడ్డి చెప్పారు. దీని ద్వారా 1.8 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. రాష్ట్రంలో 15 గిగావాట్లతో అనంతపురం, కర్నూలు, కడప, విశాఖపట్నం, విజయనగరంలో అదానీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు రాబోతున్నాయని చెప్పారు. రూ.81 వేల కోట్లకు సంబంధించిన ఎంవోయులను ప్రభుత్వం కుదుర్చుకుందన్నారు. పునరుత్పాదక రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా 10 గిగావాట్లకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ పవన, సోలార్, పంప్డ్‌స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే పెద్దఎత్తున భూములను గుర్తించిందన్నారు. నెడ్‌క్యాప్ వైస్ చైర్మన్ ఎస్ రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 29 పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే ప్రాంతాలను గుర్తించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కంల సిఎండిలు జె పద్మజనార్ధన రెడ్డి, కె సంతోషరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులు బూటకం : తులసిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం సమావేశాలు ఏర్పాటు చేసి పారిశ్రామిక వేత్తలకు విన్నవించడం పెద్ద బూటకమని పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖలో జరిగిన పారిశ్రామిక సదస్సులో జగన్ చెప్పిన విషయాలు చాలా విడ్డూరంగా, హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. నాలుగేళ్లు ప్రభుత్వం ఉపాధి కల్పనపై దృష్టి సారించకపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయన్నారు. ఈ సమావేశంలో పిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ వి గురునాథం, ఆర్‌టిఐ సెల్ ఛైర్మన్ పి వైకిరణ్, సంజీవరెడ్డి, కొమ్మినేని సురేష్ పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై లోకాయుక్తతో విచారణ

- వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ ఖజానాకు కోట్ల రూపాయలు నష్టం కలిగిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఉన్నతాధికారులపై లోకాయుక్త, విజిలెన్స్ లేదా ఎసిబితో విచారణ జరిపించాలని వాణిజ్యపన్నుల శాఖ రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆయా అధికారులను కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పునర్వ్యవస్థీకరణ ఎటువంటి సానుకూల ఫలితాలు ఇవ్వకపోగా, సర్కిల్ కార్యాలయ వ్యవస్థను బలహీనపరిచిందని, అధికారాలు ఒకే చోట కేంద్రీకృతం అయ్యే విధంగా ఈ పునర్వ్యవస్థీకరణ ఉందని విమర్శించారు. అధికారాల వికేంద్రీకరణ కింది స్థాయి వరకు ఉండే విధంగా సర్కిల్ కార్యాలయాలకు సరైన అధికారాలు ఉండే విధంగా శాఖ పునర్వ్యవస్థీకరణ చేయాలని సమావేశం డిమాండ్ చేసిందన్నారు. ఎసిటిఓలకు ఉన్న రిజిస్ట్రేషన్ అధికారాలు తీసివేసి ఈ క్యాడర్‌ను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు ఉన్నాయని పేర్కొన్నారు. గతేడాది ఉద్యోగుల బదిలీల్లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సరచేయాలని కోరినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు ఉల్లంఘించిన జాయింట్ కమిషనరులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వి మెహర్‌కుమార్, అసోసియేషన్ సెక్రటరీ గోపాలకృష్ణయ్య, ఆఫీసు సబార్డినేట్ సుబ్రహ్మణ్యం, ఎపిజిఇఎ జనరల్ సెక్రటరీ జి ఆస్కార్ రావు పాల్గొన్నారు.

వాణిజ్యపన్నులశాఖ రాష్ట్రకార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న కెఆర్ సూర్యనారాయణ

జర్నలిస్టులకు నిబద్ధత అవసరం

- మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేయాలని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు కోరారు. నిబద్ధతతో పనిచేసే జర్నలిస్టుల ఆవశ్యకత ఇపుడు చాలా అవసరంగా వుందని పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని ఆర్‌టిసి మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అధ్యక్షతన ‘జర్నలిజం మౌలిక సూత్రాలు - ఆంధ్రప్రదేశ్ అభివద్ధిలో మీడియా పాత్ర’ అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నిష్పక్షపాత జర్నలిజానికి ఎప్పటికీ ఆదరణ ఉంటుందని, వాస్తవాలను వక్రీకరించి ప్రచురించటం వలన నిజాన్ని కొద్ది రోజులు మాత్రమే తొక్కి పెట్టగలమని గుర్తించాలన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, సైనికుడి చేతిలో ఆయుధం, విలేకరి చేతిలో కలం ఒకేటనన్నారు. విలేకరులు సేవా దక్పథంతో ఉండాలని, నిజాలను నిర్భయంగా వెల్లడించటానికి వెనకడుగు వేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ్ బాబు, ప్రెస్ అకాడమీ సెక్రటరి మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

పాలక పార్టీల నిర్లక్ష్యం వల్లే ఉత్తరాంధ్ర వెనుకబాటు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పండి
- పిడిఎఫ్ అభ్యర్థి రమాప్రభను గెలిపించండి : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి, టిడిపి నిర్లక్ష్యం వల్లే ఉత్తరాంధ్ర వెనుకబాటుకు గురైందని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విమర్శించారు. ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నీతి, నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ‘ఉత్తరాంధ్ర అభివృద్ధి - శాసన మండలి ఎన్నికలు - పిడిఎఫ్ ప్రాధాన్యత’ అనే అంశంపై విజయనగరంలోని ఎన్‌జిఒ హోంలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన ముఖ్య వక్తగా ప్రసంగించారు.

ఉత్తరాంధ్రలో నదులు ఉన్నప్పటికీ వాటిపై ప్రాజెక్టులను నిర్మించడంలో వైసిపి, టిడిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. వంశధార, తోటపల్లి ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తికాలేదని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతిపై చిత్తశుద్ధి కనబర్చడంలేదని తెలిపారు. దీంతో, వ్యవసాయ రంగంలో కూడా ఉత్తరాంధ్ర జిల్లాలు అట్టడుగు స్థానంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక, సేవారంగాల్లో పురోగమనం లేకపోవడంతో ఆర్థికంగానే కాకుండా మానవ వనరుల అభివృద్ధిలోనూ వెనుకబాటు తప్పడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టులో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు కమీషన్ల కోసం తలదూర్చడం వల్ల కేంద్రం పూర్తిగా తప్పించుకోవడానికి చూస్తోందని విమర్శించారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్ వంటి ఎన్నో అంశాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని, వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేదని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిన వైసిపి, టిడిపి పార్టీలు మౌనం వహించడం దారుణమన్నారు. విశాఖలోని స్టీల్‌ప్లాంట్ విక్రయంలోనూ కేంద్రాన్ని ఆ పార్టీ విమర్శించడంలేదని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల కోసం పిడిఎఫ్ మాత్రమే పోరాడుతోందని అన్నారు. పిడిఎఫ్ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రమాప్రభ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల గొంతుకను శాసనమండలిలో వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, నిరుద్యోగ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడే అవకాశం ఇవ్వాలని కోరారు. సదస్సులో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్, డివైఎఫ్ఐ నాయకులు హరీష్, నాలుగో తరగతి ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు గంగా ప్రసాద్, ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

గెలిపిస్తే ప్రజలకు చేసే మేలేంటో చెప్పండి

- రాజకీయ పార్టీల అభ్యర్థులకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మునుపెన్నడు లేని విధంగా ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయని, తమను గెలిపిస్తే ఓటర్లకు మేలు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారని, వారిని గెలిపిస్తే ఓటర్లకు చేసే మేలేంటో చెప్పి ఓట్లు అడిగితే బాగుంటుందని పిడిఎఫ్ తూర్పు రాయలసీమ పట్టుబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఒంగోలులోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తమను గెలిపిస్తే మేలు చేస్తామని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సిపిఎస్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై స్పష్టమైన విధానం ఏమిటో చెప్పాలని నిలదీశారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాదీ జాబ్ కేలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఎన్నికలకు ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేరలేదన్నారు. ప్రతి ఏడాది డిఎస్‌సి నిర్వహిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షా 73 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం వాటి భర్తీ ఊసే ఎత్తడంలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని, వారిని వెంటనే క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఎవి.పుల్లారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొన్నారు.

18 నుంచి ఉచిత సీట్లకు దరఖాస్తులు

- పాఠశాల విద్యా శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో పేద పిల్లల ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2023-24 విద్యాసంవత్సరంలో 1వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 18న ప్రారంభించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. cse.ap.gov.in లో ఏప్రిల్ 7లోగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అన్ని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలు ఆన్‌లైన్ పోర్టల్‌లో ఈ నెల 6 నుంచి 16 వరకు నమోదు చేయాలని ఆదేశించారు. అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులకు, వికలాంగులకు 5 శాతం, ఎస్సిలకు 10 శాతం, ఎస్టిలకు 4 శాతం, బిసి, మైనార్టీ, ఓసిలకు 6 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఎంపిక ఏప్రిల్ 9 నుంచి 12 వరకు జరుగుతుందని తెలిపారు. 13న తొలి జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ ప్రవేశాలను ఏప్రిల్ 15 నుంచి 21లోగా నిర్ధారిస్తామని పేర్కొన్నారు. రెండో జాబితాలో ఎంపికైన వారి వివరాలను ఏప్రిల్ 25న విడుదల చేస్తామన్నారు. ఈ జాబితాలో ప్రవేశాలను ఏప్రిల్ 26 నుంచి 30వ తేదీల్లోపు నిర్ధారిస్తామని వెల్లడించారు.

టెన్త్ ప్రీఫైనల్‌కు ప్రింటెడ్ పేపర్ అందించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షల ప్రశ్నాపత్రాలను ప్రింటెడ్ పేపర్ల రూపంలో అందించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీఫైనల్ పరీక్షలకు ప్రశ్నాపత్రాలను సరఫరా చేయకపోవడం సరికాదని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల మొబైల్ వాట్సాప్‌కు ప్రశ్నాపత్రాల నమూనాను పరీక్షకు అరగంట ముందు పంపి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ఏరియాలో తప్ప, ఇతర చోట్ల ఉన్న పాఠశాలల వద్ద జిరాక్స్ షాపులు అందుబాటులో ఉండవని తెలిపారు. దీనివల్ల పరీక్షా సమయానికి ప్రశ్నపత్రాలు అందజేయడం అసాధ్యమని వెల్లడించారు. ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలను వారం రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిర్ణయించిన పరీక్ష తేదీల సమయానికి ప్రశ్నాపత్రాలను ప్రింట్ చేసి అన్ని పాఠశాలలకు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై విద్యాశాఖ మంత్రి, ముఖ్యకార్యదర్శి, కమిషనర్లకు ప్రాతినిధ్యం చేశామన్నారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న మస్తానప్ప

‘ఉక్కు’ ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలను ఐక్య పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు వై.మస్తానప్ప అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 752వ రోజుకు చేరాయి. దీక్షల్లో వైఎస్ఆర్‌టియుసి కాంట్రాక్టు లేబర్ యూనియన్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. ప్లాంట్ విస్తరణ కోసం అప్పుగా తీసుకున్న రూ.22 వేల కోట్లుకు ప్రతినెలా స్టీల్‌ప్లాంట్ వడ్డీ చెల్లిసోందని తెలిపారు. ప్రయివేటు స్టీల్‌ప్లాంట్‌లకు లక్షల కోట్ల రూపాయలను రైటప్ చేసిన కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విషయంలో మాత్రం వడ్డీలు భారీగా వసూలు చేస్తూ నష్టాలకు కారణమవుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను సిస్సిగ్గుగా అమ్ముకుంటూ దేశం కోసం.. ధర్మం కోసం.. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నామని బిజెపి పాలకులు చెబుతుండడం దారుణమని దుయ్యబట్టారు. రూ.3.5 లక్షల కోట్ల విలువైన స్టీల్‌ప్లాంట్ ఆస్తిని రూ.27,400 కోట్లుగా చూపించడం శోచనీయమన్నారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, పరంధామయ్య, గుమ్మడి నరేంద్ర, సత్యనారాయణ, బిఎంఎల్.నాయుడు, ఎన్నేటి రమణ, పిట్టా రెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన చిన్నారులతో ఇందిరారావు, తులసీదాస్, అచ్చుతరావు, భవాని

‘ప్రజాశక్తి’లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం స్ఫూర్తిదాయక వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వారి కుటుంబం సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలకు, చిన్నారులకు పలు పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రజాశక్తి ఉద్యోగి ఎస్ భవానీ అధ్యక్షతన జరిగిన సభకు పిఎఫ్ విజయవాడ జోనల్ అధికారిణి ఇందిరా రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. మహిళా దినోత్సవం నిర్వహించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజల కోసం పోరాడే పత్రిక ప్రజాశక్తి అని అన్నారు. ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం మహిళలు మాత్రమే నిర్వహించుకునేది కాదన్నారు. మహిళల హక్కులను గుర్తించడం, వారికి సమాన స్థాయి, సమాన హోదా కల్పించే ఆలోచనను పెంపొందించుకునేందుకు నిర్వహించుకుంటున్నామని చెప్పారు. భారత రాజ్యాంగం మహిళలు, పురుషులకు సమాన హక్కులు కల్పించిందన్నారు. మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నా వారికి హక్కులు అందడం లేదన్నారు. రాజ్యాంగానికి లోబడి పరిపాలన చేయాల్సిన పరిపాలకులు మహిళలను ఇంటికే పరిమితం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీకి స్వాతంత్ర్యం లేదని చెబుతున్న మనుధర్మ శాస్త్రాన్ని దేశ రాజ్యాంగంగా మార్చి అమలు చేయాలని పాలకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని, ఇంకా రాణించాలని ఆకాంక్షించారు. సిజిఎం వై అచ్యుతరావు మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలకు సమానత్వం రావాలని, అందుకోసం పోరాటాలు చేయాలని కోరారు. ఇటువంటి పోరాటాలకు ప్రజాశక్తి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని తెలిపారు.

వరుపుల రాజా అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ వరుపుల రాజా అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం పూర్తయ్యాయి. శనివారం రాత్రి గుండెపోటుతో ఆయన మృతి చెందారు. పత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామంలోని రాజా ఇంటి వద్ద ఆయన భౌతికకాయానికి రాష్ట్ర మంత్రులు, టిడిపి నేతలు నివాళులర్పించారు. హైదరాబాద్ నుంచి పెదశంకర్లపూడి గ్రామానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు వచ్చారు. రాజాకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని రాజా నిలదీశారన్నారు.

రాజా మృతదేహంపై పార్టీ జెండా కప్పుతున్న చంద్రబాబు

వైసిపి ప్రభుత్వం 13 కేసులు పెట్టి ఆయనను వేధించడంతో ఒత్తిడికి లోనయ్యారన్నారు. రాజా అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం క్రైస్తవ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. రాజా భౌతికకాయానికి రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపి వంగా గీత, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎమ్మెల్యేలు చినరాజప్ప, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, పర్వత ప్రసాద్, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, మాజీ మంత్రి జ్యోతుల నెహ్రూ, తదితరులు నివాళులర్పించారు.

ముదునూరి కుమార్తె రిసెప్షన్‌కు సిఎం హాజరు

ప్రజాశక్తి - యలమంచిలి (పశ్చిమగోదావరి)

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు కుమార్తె డాక్టర్ సింధు వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సిఎం జగన్ తాడేపల్లి తిరుగుపయనమయ్యారు. సిఎం జగన్‌తోపాటు శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, మంత్రులు కొట్టు సత్యనారాయణ, దాడిశెట్టి రాజా, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, తానేటి వనిత, పినిపె విశ్వరూప్, ఎంపిలు మిథున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్, తదితరులు ఉన్నారు.

శ్రీవారికి రూ.కోటి విరాళం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమల శ్రీవారికి ఆదివారం ఓ భక్తురాలు కోటి రూపాయలు విరాళం అందజేశారు. శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు హైదరాబాదుకు చెందిన సరోజిని వడ్లమూడి విరాళంగా కోటి రూపాయలను అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న టి గోపాలరావు

విద్వేష రాజకీయాలు మాని.. రాష్ట్రాభివృద్ధిపై దృష్టి

- రిటైర్ట్ ఐఎఎస్ టి గోపాలరావు హితవు
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పాలకులు విద్వేష రాజకీయాలు మాని రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి గోపాలరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తోందని ఆయన వాపోయారు. విజయవాడలో శనివారం 'ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక' ప్రారంభోత్సవ సభ జరిగింది. వేదిక లక్ష్యాలను, ఆశయాలను తెలిపే బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించిన సభలో గోపాలరావు మాట్లాడుతూ రాజధానిగా అమరావతిని కొనసాగించాలని, పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదలుపెట్టిన మంచి కార్యక్రమాలను ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొనసాగించారన్నారు.

అలాంటి పరిస్థితులు నేడు కనబడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రంగాల అభివృద్ధిపై నిష్ణాతులతో అధ్యయనం చేయించి తమ వేదిక ద్వారా రాష్ట్రానికి దశ, దిశ చూపిస్తామన్నారు.

ప్రజా ఐక్యతతోనే అభ్యున్నతి : కెఎస్ లక్ష్మణరావు

ప్రజా ఐక్యతతోనే సమాజ అభ్యున్నతి సాధ్యమని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా సమాజ హితం కోరే మేధావులు, ప్రజా సంఘాలతో ఐక్యంగా కృషి చేసి వ్యవసాయ, పారిశ్రామిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లోనూ, ఉపాధి కల్పనలోనూ రాష్ట్రం అభ్యున్నతిని సాధించడానికి కృషి చేస్తామన్నారు. మానవాభివృద్ధిలో మనం వెనుకబడి ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు.

జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టబద్ధ పాలన జరగడం లేదని, డైవర్షన్ రాజకీయాలు కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రం అక్షరాస్యతలో 30వ స్థానంలో ఉందన్నారు. పారిశ్రామికాభివృద్ధి శూన్యమన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అధ్యయన వేదిక సలహా మండలి ఛైర్మన్‌గా టి గోపాలరావు, రాష్ట్ర కమిటీ ఛైర్మన్‌గా కెఎస్ లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రొఫెసరు కొండవీటి చిన్నయసూరి, ప్రొఫెసరు ఎన్ రంగయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డిఎఆర్ సుబ్రహ్మణ్యం, మొవ్వా శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్టు డాని, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవీ ప్రసాద్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పిస్తాం : లోకేష్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులో 20 ఎకరాల ఎపిఐఐసి భూములు ఉన్నాయని, తాము అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నాలా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాయదాత్ర 35వ రోజుకు చేరుకుంది. పాదయాత్ర ఆదివారం ఉదయం అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించింది. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం నుంచి పీలేరు మండలంలోకి చేరుకుంది. ఎంజెఆర్ కాలేజీ, పీలేరు భాస్కర్ ఐటిఐ కళాశాల, పీలేరు జంక్షన్, ఆర్‌టిసి బస్టాండు, ప్రభుత్వ ఆస్పత్రి, అజంతా టాకీసు మీదుగా పీలేరు శివారు వరకు సాగింది. ఈ సందర్భంగా సభల్లో లోకేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటతప్పి ఫేక్ సిఎంగా పేరు తెచ్చుకున్నారని విమర్శించారు. పీలేరు, మదనపల్లి, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలను కలిపి మదనపల్లి జిల్లాను తీసుకొస్తామన్న హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గ ప్రజలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.

పేదల ఇళ్లు కూల్చివేయడం అన్యాయం

- నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ (గుంటూరు జిల్లా)

ఇప్పటంలో పేదల ఇళ్లను కూల్చి వేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతోందని జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లను పాక్షికంగా కూల్చి వేసిన నేపథ్యంలో బాధితులను ఆయన ఆదివారం పరామర్శించారు. బాధితులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రోజువారి కూలీ పనులు చేసుకుని జీవించే పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను కూల్చడం అన్యాయమన్నారు. కూల్చివేతకు గురైన ఓ ఇంట్లో అనారోగ్యంతో బాధ పడుతున్న మహిళ ఉందని, మరొక ఇంట్లో పెళ్లి జరగాల్సి ఉందని, వీరికి ప్రభుత్వం ఏం చెబుతుందని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అవినాష్‌రెడ్డికి మరోసారి సిబిఐ నోటీసులు

- నేడు హైదరాబాద్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశం
- కడపలో హాజరుకు భాస్కర్‌రెడ్డికి తాఖీదు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/పులివెందుల టౌన్

వైఎస్ వివేకా హత్య కేసులో నిందితునిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డికి మూడోసారి సిబిఐ నోటీసులు జారీ చేసింది. కడప జిల్లా పులివెందులలోని ఆయన నివాసానికి వెళ్లి సిబిఐ అధికారులు ఆదివారం నోటీసులు అందజేశారు. ఈ నెల ఆరున హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. అదే సమయంలో ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని కడప సెంట్రల్ జైలులోని అతిథి గృహంలో విచారణకు హాజరు కావాలని పేర్కొన్నట్లు తెలిసింది. వివేకా హత్య కేసు విచారణలో సిబిఐ విచారణను వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో వైఎస్ అవినాష్‌రెడ్డికి మూడోసారి నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. 2023 జనవరి 28న మొదటిసారి సిబిఐ విచారించింది. ఫిబ్రవరి మూడవ వారంలోనూ మరోసారి విచారణ చేసింది. తాజాగా సోమవారం మరోసారి విచారించనుండడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తొలిసారి విచారణకు హాజరైనప్పుడు పలు ప్రశ్నలకు అవినాష్‌రెడ్డి సమాధానాలు చెప్పలేదు. రెండోసారి కొన్ని ప్రశ్నలకు సమాధానం దాటివేసినట్లు సమాచారం.. దీంతో మరోసారి ఆయనను విచారించనున్నారు.

చంపుతామని బెదిరించారు
'వివేకా' హత్యకేసు ముద్దాయి ఉమాశంకర్‌రెడ్డి భార్య వెల్లడి

తమను చంపుతామని కొందరు బెదిరిస్తున్నారని మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఎ3 ముద్దాయిగా ఉన్న ఉమాశంకర్‌రెడ్డి భార్య స్వాతి పేర్కొన్నారు. పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న తనను కొమ్మా పరమేశ్వర్ రెడ్డి, ఆయన కుమారుడు అసభ్య పదజాలంతో దూషించి చంపుతామని బెదిరించి తనపై దాడి చేశారని ఆమె తెలిపారు. జైలు నుంచి తన భర్త విడుదలైన తరువాత వివేకానందరెడ్డిని ఎలా చంపారో అలానే చంపుతామని బెదిరించారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తనను బలంగా తోసి వేయడంతో కిందపడ్డానని, గాయమవ్వడంతో ఆస్పత్రిలో చేరానని తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె చెప్పారు.

ఇన్‌ఫార్మర్ పేరిట ఒకరు హత్య

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఇన్‌ఫార్మర్ల పేరిట ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కొండగామ జిల్లాలో ఐదుగురు గ్రామస్తులను మావోయిస్టులు కిడ్నాప్ చేసి వారిలో ఒకరిని హత్య చేసిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. పుగరా పారా స్టేషన్ ఎస్ఐ రాంజీరామ్ కథనం ప్రకారం.. తుమ్మిడిపార గ్రామానికి చెందిన బరంసి నాగ్, సోనాద్ యాదవ్. గణేష్ కుమార్ కాస్పారాలో జరుగుతున్న జాతరకు వెళ్లారు. వారితో పాటు మరో ఇద్దరిని సాయుధులైన మావోయిస్టులు కిడ్నాప్ చేసి అడవిలోకి తీసుకెళ్లిపోయారు. శనివారం రాత్రి బరంసి నాగ్‌ను కర్రలతో కొట్టి హత్య చేశారు. మిగిలిన నలుగురు మావోయిస్టుల చెర నుంచి తప్పించుకున్నారు. గ్రామస్తులతో కలిసి జరిగిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమై కూంబింగ్ నిర్వహిస్తోంది.

పార్వతమ్మ ఆశయ సాధనకు కృషి

- సంతాప సభలో వక్తలు

ప్రజాశక్తి - అచ్యుతాపురం (అనకాపల్లి)

సంతాప సభలో మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు, వేదికపై మాజీ ఎంపి పప్పల చలపతిరావు, వై వెంకటేశ్వరరావు, లోకనాథం తదితరులు

సిపిఎం సీనియర్ నాయకురాలు, సారా వ్యతిరేక ఉద్యమ నేత కర్రి పార్వతమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆమె గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. గత నెల 22న మృతి చెందిన పార్వతమ్మ సంతాప సభ తిమ్మరాజుపేట గ్రామంలోని ఆమె స్వగృహం వద్ద ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం సిపిఎం అచ్యుతాపురం మండల కన్వీనర్ రొంగలి రాము అధ్యక్షతన సభ జరిగింది. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ నాడు తిమ్మరాజుపేట ఉద్యమ కేంద్రంగా ఉండేదని, పార్వతమ్మ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. పోరాటమే ఊపిరిగా జీవించినంత కాలం పని చేశారని కొనియాడారు. ఆమె భర్త కీర్తిశేషులు కర్రి నర్సింగరావు, పిల్లలు పార్టీలో చురుకైన పాత్ర పోషించారన్నారు. అనకాపల్లి ఎంపి బీశెట్టి సత్యవతి మాట్లాడుతూ పార్వతమ్మ మృతి ఈ ప్రాంతానికి తీరని లోటన్నారు. ఆమె తనకు తల్లిలాంటిదన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ఆమె పరితపించానీ తెలిపారు. మాజీ ఎంపి పప్పల చలపతిరావు మాట్లాడుతూ పార్వతమ్మ ప్రజాసేవను మరువలేమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ ప్రగతిలో మహిళల పాత్ర అద్వితీయమైనదని తెలిపారు. పార్వతమ్మ కుటుంబం ప్రజల కోసం అంకితమైందని తెలిపారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్వతమ్మ విలువలతో కూడిన జీవితం సాగించారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె లోకనాథం మాట్లాడుతూ తాను పార్టీలో చేరినప్పటి నుంచీ పార్వతమ్మ కుటుంబంతో సన్నిహితమైన సంబంధాలు ఉన్నాయని, ఆమె ఆదర్శవంతమైన జీవితం గడిపారని తెలిపారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి ప్రభావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి పార్వతమ్మ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ సభలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రి అప్పారావు, ఎ బాలకృష్ణ, ఐద్వా రాష్ట్ర నాయకులు పి శేషారత్నం, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, ఎంపిపి కోన సంధ్య, డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థాపకులు కర్రి సుందరయ్య, స్వామి బాబు, రూపవతి, సుగుణ పాల్గొన్నారు.

As per the Gazette Notification Order S.O.2900 (E) dated 24th October 2015 issued by the Ministryof Agriculture and Farmers Welfare.Departments of Agriculture,Cooperation and Farmers Welfare New Delhi,this is to intimate/ notify that M/s **FERTIS INDIA PRIVATE LIMITED** is intend to manufacture and market the following grades of 100% Water Soluble Mixtuer of Fertilizers under the brand names as mentioned

S.No	Brand Name	Nutrient Content % by Weight (minimum) Nitrogen N	Phosphorous as P_2O_3	Postassium as K_2O
1.	ZETOL SELECT	10	08	30
2.	ZETOL SELECT	08	00	44
3.	ZETOL SELECT	10	05	26
4.	ZETOL SELECT	20	15	11

Other Common Specifcations % by Weight, Maximum

S.No		
1.	Moisture	0.5
2.	Total Chloride	1.5
3.	Matter insoluble in water	0.5
4.	Sodium (as NaCl)	0.5
5.	Lead(as Pb)	0.003
6.	Cadmium(as Cd)	0.0025
7.	Arsenic(as As)	0.01

Fertis
Marketed by : **FERTIS INDIA PRIVATE LIMITED,**
Regd Off:6-3-668/10/56,Plot No.56, FirstFloor, Durganagar Colony Punjagutta, Hyderabad,Telangana,India, Pin Code: 500 082,
Email ID :marketing@fertis.com,Phone No . 040-23412299
Manufactured by: **FERTIS INDIA PVT LTD.,** sy No. 472 &644 Gollaguda Village,Nandikandi Post, Sadasivapeta Mandal Sangareddy District, Telangana, INDIA, Pincode - 502 306

హిందూస్థాన్ నేషనల్ గ్లాస్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు కల్లెట్ కొనుగోలు కొరకు కొటేషన్ ఆహ్వానం

జారీ/పబ్లిషింగ్ యొక్క తేదీ: 06.03.2023
కొటేషన్ యొక్క సమర్పణ కొరకు చివరి తేదీ మరియు సమయం: 13.03.2023 (సా.06.00గం.)

1. కంపెనీల చట్టం, 2013 ప్రకారం హిందూస్థాన్ నేషనల్ గ్లాస్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్ ("హెచ్ఎన్‌జిఐఎల్/ కార్పొరేట్ డెబ్టార్") ఇది కంటైనర్ గ్లాస్ తయారీలో నిమగ్నమై భారతదేశంలో నివాసం ఉండే పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ.
2. రిష్ర, బహదుర్గాహ, రిషికేష్, సిన్నార్, నాయుడుపేట మరియు పాండిచెర్రి వద్ద కంపెనీ ఆరు ఆపరేటింగ్ ప్లాంట్లను కలిగి ఉంది. హెచ్ఎన్‌జిఐఎల్ ప్రస్తుతం కాలానుగుణంగా ("కోడ్") సవరించబడిన దివాలా మరియు దివాలా కోడ్, 2016 నిబంధనల ప్రకారం కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ("సిఐఆర్‌పి") లో ఉంది. గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కోల్‌కత్తా బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి") ఆమోదించబడిన అక్టోబర్ 21, 2021 నాటి ఉత్తర్వులకు అనుగుణంగా, మిస్టర్ గిరీష్ సిరిరామ్ జునేజా కార్పొరేట్ రుణదాత యొక్క సిఐఆర్‌పిని నిర్వహించడానికి రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా నియమించబడ్డారు.

రిక్వైర్మెంట్: పైన వివరించిన అన్నీ ప్లాంట్ల కొరకు హెచ్ఎన్‌జిఐఎల్ కల్లెట్-వైట్, గ్రీన్ మరియు అంబర్ (క్రమబద్ధీకరించడం మరియు శుభ్రపరచడం) కొనుగోలు చేయాలని భావిస్తోంది. మరిన్ని వివరాల కొరకు దయచేసి ఇ మెయిల్ hngil.quotations@gmail.com కి పంపండి.

హిందూస్థాన్ నేషనల్ గ్లాస్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్
శ్రీ. గిరీష్ జునేజా
హిందూస్థాన్ నేషనల్ గ్లాస్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
రిజల్యూషన్ ప్రొఫెషినల్
(ఎన్‌సిఎల్‌టి ద్వారా కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ కింద కంపెనీ ఆర్డరు తేదీ అక్టోబర్ 21,2021)
ఐబిబిఐ తో రిజిస్టర్డ్ : ఐపి రిజిస్ట్రేషన్ నం.
IBBI/IPA001/IP-P00999/2017-2018/11646
E-mail Id: junejagirish31@gmail.com; hng.irp21@gmail.com

తేదీ: 06 మార్చి 2023
ప్రదేశం: కోల్‌కత్తా.

తోడేరు మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పంపిణీ

ప్రజాశక్తి - పొదలకూరు (నెల్లూరు జిల్లా)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో ఇటీవల పడవ బోల్తా ప్రమాదంలో మృతి చెందిన ఆరు కుటుంబాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయం ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలను అందజేశారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : బండి శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు

పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి విడనాడి, వెంటనే పరిష్కరించాలని ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు కోరారు. లేకుంటే పోరాట బాట పడతామని హెచ్చరించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన అధ్యక్షతన గుంటూరు జడ్‌పి సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న రికార్డ్, ల్యాబ్, లైబ్రరీ అసిస్టెంట్‌లను జూనియర్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఆర్థికేతర అంశమైన ఉద్యోగుల ప్రమోషన్ వంటి ముఖ్యమైన అంశంపైనా కాలయాపన సరికాదని, ఈ అంశంపై వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. 11వ పిఆర్‌సి సిఫార్సుల మేరకు కేడర్‌వైజ్ పేస్కేల్‌ను ప్రకటించాలని, బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు ఆర్‌వివి రమేష్, కూచిపూడి మోహనరావు, కె శ్రీనివాసరావు, గుంటూరు అధ్యక్షులు జె పూర్ణచంద్రారెడ్డి, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

16 రైల్వేస్టేషన్లు ఆధునీకరణ

- వాల్తేరు డిఆర్ఎం అనూప్‌కుమార్

ప్రజాశక్తి-విజయనగరం కోట, శ్రీకాకుళం జిల్లా

అమృతభారత్ పథకంలో భాగంగా వాల్తేర్ డివిజన్‌లోని 16 రైల్వే స్టేషన్లను ఆధునీకరణ చేయనున్నట్లు వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం అనూప్‌కుమార్ శతపతి తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్‌ను, శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస), నౌపడ రైల్వే జంక్షన్ స్టేషన్లను ఆదివారం ఆయన పరిశీలించారు. రైల్వేస్టేషన్‌లోని వసతులను, ప్లాట్‌ఫారాలను పరిశీలించారు.

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్
homefirst We'll take you home
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

యు/ఎస్13(2) డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలైన మీరు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తాకట్టుపెట్టుటచే రుణం పొందియున్నారు మరియు దిగువ పేర్కొన్న మీరు రుణ ఒప్పందం కొరకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత హామీదారుగా రాన్నారు. మీరు డిఫాల్ట్ చెందిన పర్యవసానంగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 (సంక్షిప్తంగా సర్ఫేసి చట్టంలో) యొక్క నియమాల క్రింద **05.03.2023**న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడినది. మేము హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ గా మీరు సమర్పించిన చిరునామాకు సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(13)తో చదవగల యు/ఎస్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేశాము. సదరు నోటీసులు **06.03.2023**న జారీ చేయబడినవి మరియు సదరు నోటీసులో పేర్కొన్నదేమనగా మీకు మంజూరు చేయబడిన చెల్లింపుల్లో మీరు డిఫాల్ట్ చెందియున్నారు. కావున, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(2) యొక్క నియమాలు మరియు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద నియమాలను అనుసరించి నోటీసు పంపుటకు ప్రస్తుత ప్రచురణ జారీచేయబడినది.

క్ర సం.	ఖాతా, రుణగ్రహీత(లు)& హామీదారు(ల) పేరు మరియు చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయబడు సెక్యూరిటీ యొక్క వివరాలు	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయిలు ప్లస్ తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు (రూ.లో)
1	పూల హరికృష్ణ, పూల నాగశిరీష	ఫ్లాట్ నం.టిఎఫ్-3, శ్రీ రాజ రాజేశ్వరి ప్లాజా, 3వ అంతస్తు, ఆర్ఎస్ నం.94/2, శ్రీ రాజ రాజేశ్వరి ప్లాజా, రామవరప్పాడు గ్రామం మరియు జి.పి. గుణదల ఎస్ఆర్ఓ విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్-521108.	11,27,285

ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమేమనగా వడ్డీ మరియు ఖర్చులతో పై మొత్తాలను ఈ నోటీసు తేది ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోపు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారికి చెల్లించాలి, విఫలం చెందితే రుణగ్రహీతలు, తాకట్టుదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డు ఆస్తుల స్వాధీనతా తీసుకొనుటతోసహా సెక్యూర్డు అసెట్స్ యొక్క అన్ని లేదా ఏదేని లేదా మరిన్నింటిపై సదరు చట్టం యొక్క నియమాల క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** అవసరమైన చర్య తీసుకుంటుంది. సదరు చట్టం క్రింద **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు లభించు అధికారాలతోసహా (1) సెక్యూర్డు అసెట్స్ రియలైజింగ్ కొరకు అమ్మకం యొక్క లీజు, అసైన్‌మెంట్‌చే బదిలీచేయు హక్కులతోసహా రుణగ్రహీతలు/హామీదారుల సెక్యూర్డు అసెట్స్ స్వాధీనతాను చేపట్టు అధికారం (2) **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** చే సెక్యూర్డు అసెట్‌గా ఏదేని బదిలీ మరియు సెక్యూర్డు అసెట్స్‌ను రాబట్టుటకు మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం రూపంలో బదిలీ హక్కులతోసహా సెక్యూర్డు అసెట్ యొక్క మేనేజ్‌మెంట్‌పై తీసుకొనుటకు అన్ని హక్కులు మరియు మీచే బదిలీ చేయబడినందున బదిలీ చేయబడిన సెక్యూర్డు ఆస్తులకు సంబంధించినవి.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) యొక్క నియమాలను అనుసరించి, మీరు **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారి ముందస్తు అనుమతి లేకుండా **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**కు హైపోతికేట్ చేసిన/ తాకట్టుపెట్టిన మరియు పై సూచించిన సెక్యూర్డు అస్తుల ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క నార్మల్ కోర్స్‌లో కాకుండా) రూపంలో బదిలీచేయుట నుండి మీరు నిషేధించబడినారు.

ప్రదేశం: విజయవాడ
తేది: 06.03.2023.
సం/- ఆథీకృత అధికారి,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆథీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000147** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) సుబ్రమణ్యం మాగంటి-రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 2) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.చంద్రమౌళి మాగంటి-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) మెసెర్స్. విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 5) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, డో.నం.7, ప్లాట్ నం.-ఎ7, 2-ఎ5, సనత్ నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.5,24,57,377/- (ఐదు కోట్ల ఇరవై నాలుగు లక్షల యాభై ఏడు వేల మూడు వందల డెభై ఏడు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.5,24,57,377/- (ఐదు కోట్ల ఇరవై నాలుగు లక్షల యాభై ఏడు వేల మూడు వందల డెభై ఏడు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.

ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ, మొగల్‌రాజపురం, పిచ్చయ్య వీధి, గాంధీ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.21 వద్ద ఉన్న స్థలాలు మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎన్.టి.ఎస్. నం.512 లో డో.నం.40-17-3 కొలిచే ఎకర్ 1.87 1/4 సెంట్లు. (9062 చ.గజాలు. లేదా 7576.58 మీటర్లు.) హద్దులు: ఉత్తరం: ఎన్.టి.ఎస్.నం.511లో శ్రీ సమినేని వెంకట విష్ణువర్ధనరావు యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి, పడమర: వల్లూరు వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- ఆథీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆథీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000143** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) మెసెర్స్. లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 2) శ్రీ.సుబ్రమణ్యం మాగంటి- సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) శ్రీ.చంద్రమౌళి మాగంటి-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 5) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్- సహ రుణగ్రహీత, 4-151, 521108 6) మెసెర్స్. విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.12,73,11,969/- (పన్నెండు కోట్ల డెభై మూడు లక్షల పదకొండు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.12,73,11,969/- (పన్నెండు కోట్ల డెభై మూడు లక్షల పదకొండు వేల తొమ్మిది వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.

ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ, మొగల్‌రాజపురం, పిచ్చయ్య వీధి, గాంధీ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.21 వద్ద ఉన్న స్థలాలు మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎన్.టి.ఎస్. నం.512లో డో.నం.40-17-3 కొలిచే ఎకర్ 1.87 1/4 సెంట్లు. (9062 చ.గజాలు. లేదా 7576.58 మీటర్లు.) హద్దులు: ఉత్తరం: ఎన్.టి.ఎస్.నం.511లో శ్రీ సమినేని వెంకట విష్ణువర్ధనరావు యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి, పడమర: వల్లూరు వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- ఆథీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆథీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000144** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, డో.నం.7, ప్లాట్ నం.ఎ 7, 2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018, 2) శ్రీ.సుబ్రమణ్యం మాగంటి- సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) శ్రీ.చంద్రమౌళి మాగంటి-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 5) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్- సహ రుణగ్రహీత, 4-151, 521108 6) మెసెర్స్. లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.164, 1వ వీధి, పరదేశిపాలెం, ఎన్‌హెచ్-5, మధురవాడ, విశాఖపట్నం-530041, ఆంధ్రప్రదేశ్; 7) మెసెర్స్. విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.14,64,56,735/- (పద్నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.14,64,56,735/- (పద్నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల యాభై ఆరు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.

ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ, మొగల్‌రాజపురం, పిచ్చయ్య వీధి, గాంధీ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.21 వద్ద ఉన్న స్థలాలు మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎన్.టి.ఎస్. నం.512 లో డో.నం.40-17-3 కొలిచే ఎకర్ 1.87 1/4 సెంట్లు. (9062 చ.గజాలు. లేదా 7576.58 మీటర్లు.) హద్దులు: ఉత్తరం: ఎన్.టి.ఎస్.నం.511లో శ్రీ సమినేని వెంకట విష్ణువర్ధనరావు యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి, పడమర: వల్లూరు వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- ఆథీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆథీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000145** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) మెసెర్స్. యశోధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, సర్వే నం.102-103, డో.నం.2-4-1, ఎన్‌హెచ్.202 మెయిన్ రోడ్డు, ఉప్పల్-రామాంతపూర్ రోడ్డు, హైదరాబాద్-500039, తెలంగాణ. 2) శ్రీ.సుబ్రమణ్యం మాగంటి- సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) శ్రీ.చంద్రమౌళి మాగంటి-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 5) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్- సహ రుణగ్రహీత, డో.నం.7, ప్లాట్ నం.-ఎ 7, 2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018. 6) మెసెర్స్. లీలాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.164, 1వ వీధి, పరదేశిపాలెం, ఎన్‌హెచ్-5, మధురవాడ, విశాఖపట్నం-530041, ఆంధ్రప్రదేశ్; 7) మెసెర్స్. విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.12,90,71,599/- (పన్నెండు కోట్ల తొంభై లక్షల డెభై ఒక వేల ఐదు వందల తొంభైతొమ్మిది రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.12,90,71,599/- (పన్నెండు కోట్ల తొంభై లక్షల డెభై ఒక వేల ఐదు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.

ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ, మొగల్‌రాజపురం, పిచ్చయ్య వీధి, గాంధీ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.21 వద్ద ఉన్న స్థలాలు మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎన్.టి.ఎస్. నం.512 లో డో.నం.40-17-3 కొలిచే ఎకర్ 1.87 1/4 సెంట్లు. (9062 చ.గజాలు. లేదా 7576.58 మీటర్లు.) హద్దులు: ఉత్తరం: ఎన్.టి.ఎస్.నం.511లో శ్రీ సమినేని వెంకట విష్ణువర్ధనరావు యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి, పడమర: వల్లూరు వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- ఆథీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

స్త్రీకి కూడా శరీరం ఉంది.
దానికి వ్యాయామం
ఇవ్వాలి. ఆమెకు మెదడు
వుంది, దానికి జ్ఞానం
ఇవ్వాలి, ఆమెకు హృదయం
ఉంది, దానికి అనుభవం ఇవ్వాలి
- చలం

గుండె చప్పుడు

నీ చుట్టూ గోడను కట్టి
నిన్ను ద్వారపాలకులై
కాపలా కాస్తారు కొందరు
నువ్వు అప్పుడు ఇక ఒక సమాధివి!

నువ్వు వద్దన్నా వినక
నిన్ను పల్లకీలో కూర్చోబెట్టి
బోయీలై మోస్తారు కొందరు
అప్పుడు నువ్వు ఒక ఉత్సవ విగ్రహానివి!

నీ కోసం అద్దాలను పేర్చి
తాము నీ అద్దాలమని
చూసుకుంటూ నడవమంటారు కొందరు
నువ్వప్పుడు ప్రతిబింబించలేని ఒక అద్దానివి!
నీకోసం పందిరి సిద్ధం చేసి
నువ్వొక పాకే మొక్కవని చెప్పి
భూమిలోకి పాతుకుపోమని చెబుతారు కొందరు
అప్పుడు నువ్విక ఒక చిగురించలేని అవస్థవి!

ఎవరెవరో నిన్ను తమ రూపాలను చేస్తారు
చేసామనుకుని ప్రాణం పోయడం విడమరుస్తారు
లేదా నీలో ఉన్న ప్రాణాన్ని విస్మరిస్తారు
నువ్వు, చెబుతావు కదా :
పంజరాన్ని వదిలే చూపుతో, నవ్వుతో
నీ స్వేచ్ఛైక పలుకులతో,
నువ్వొక మనసు ఉన్న
సొంత బుద్ధి ఉన్న
స్వతహాగా చిగురించే
లేతాకులా కాంతులీనే
తళతళా అద్దంలా మెరిసే
ప్రాణంతో చలించే శరీరానివనీ...
పార్థివ దేహాన్నీ,
పువ్వులతో చుట్టి ఉన్న
సమాధినీ కాదనీ!
... అంతా ఒక గుండె చప్పుడును చేసి...

– అనూరాధ బండి

గొంతు సలపరం

ఇక్కడ పక్షులకు
ప్రజాస్వామ్య జీవులకు
కొన్ని షరతుల సీసం చెవిలో పోయజుస్తున్నరు
ఆచార, సంస్కార, భక్తిపడగ నీడలో
అభద్రంగా బతికితే బస్..
హేతువు హేతువుగా చూడని
అహేతుక సమాజం కసాయ రంగుపులుముకొని
ప్రశ్నించే వర్షాన్ని
అజ్ఞాన గొడుగుతో ఆపచుస్తుంద్రు
హేతువనే జడివానకు
యదార్ధ ప్రళయానికి
ఏ గొడుగూ నిలవదు!

భక్తి ఇంజెక్షన్ ఇంజక్ట్ చేసి
శాస్త్రాన్ని విశ్వాసాలతో కల్పుతున్న
టెంకాయ సమర్పణ క్షిపణి
ముందు మోకరిల్లిన శాస్త్రం ...
చదివిన సదువు పొందిన అభినందన పత్రాలు
గోడమీది క్యాలెండర్లే..!

అందని అమూర్త భావానికి ఉన్న విలువ
రక్తమాంసాలతో
దేశ ఉత్పత్తిని ఉచ్ఛస్థితికి
శ్రమ మూటను విప్పి ఆకలి తీర్చి
హేతువును పంటలా పండిస్తే,
ఆలోచన ఎరువు వేస్తే,
దేశద్రోహుల జాబితా సిద్ధం..
అడ్డగించే విషపు ఆలోచన జీవికి
క్షణాలలో విడుదల పవనాలు
మిన్నకున్న బుద్ధిజీవి మౌనం
దేనికి సంకేతం?
మనిషిలోని మానవత్వం తట్టి లేపే ఏ చెట్టునైనా
ఛాందస గొడ్డలితో తెగనరుకుతున్నరు
పామరున్ని సైతం అజ్ఞాన తీర్థంలో ముంచి
ప్రశ్నించే గొంతును నొక్క ప్రయత్నిస్తుంటే
సదివిన బుర్రలు మిన్నకుండటం దేనికి గుర్తు?

భిన్న భావాలు వికసించే వెలుగులో
ప్రతిబింబంలా సత్యం యథార్థం..
జీవన విధానాలు ఎన్నున్నా
విభిన్న ఆచారలెన్నున్నా
మనిషి ఆలోచనని గౌరవించని
అభిప్రాయాన్ని అంగీకరించని
సంస్కారం సమ్మతమేనా?

– నాగరాజు మద్దెల
63019 93211

మసీదు, దేవాలయం

మతం యొక్క మండపాలు
చిన్నచిన్న ముక్కలై నేలపాలు కానివ్వండి
దేవాలయాల, మసీదుల, గురుద్వారాల, చర్చిల
ఇటుకలు అంధాగ్నిలో కాలనివ్వండి
ఆ విధ్వంసక కుప్పల మీద
మనోహరమైన పూలతోటలు పెరగనివ్వండి
వాటి పరిమళాన్ని వ్యాప్తిజేయనివ్వండి.
పిల్లల పాఠశాలలు, అధ్యయన శాలలు
పెరగనివ్వండి.

మానవాళి సంక్షేమం కోసం
ఇప్పుడు ప్రార్థనా మందిరాలను
ఆసుపత్రులుగా, అనాధ శరణాలయాలుగా,
విశ్వవిద్యాలయాలుగా మార్చనివ్వండి.
ఇప్పుడు ప్రార్థనా మందిరాలను
కళా నిలయాలుగా, లలిత కళా కేంద్రాలుగా,
శాస్త్రీయ పరిశోధనా సంస్థలుగా మారనివ్వండి.
ప్రకాశవంతమైన తెల్లవారుజామున
ప్రార్థనా మందిరాలను
బంగారు వరి పొలాలుగా, ఆరుబయళ్ళుగా,
నదులుగా, అవిశ్రాంత సముద్రాలుగా..
మలచనివ్వండి.

ఇకనుంచి మతానికి మరో పేరు
మానవత్వం!

మూలం : తస్లీమా నస్రీన్
అనువాదం : పి.శ్రీనివాస్ గౌడ్
99494 29449

చతుర్ముఖ సాహితీ సేవకుడు

సాధారణంగా ఒక పేరు వినగానే ఆ పేరు వెనుక ఉన్న వ్యక్తుల కృషి మన కళ్ళ ముందు కదలాడుతుంది. ఆ పేరును ధరించిన వ్యక్తి చేసిన శ్రమ, ఆ వ్యక్తి నుంచి పొందిన స్ఫూర్తి అన్ని వరసకట్టి మనసును చుట్టుముడతాయి. అలాంటి విలక్షణమైన పేరు డాక్టర్ రాధేయ. తెలుగు కవితా లోకంలో అందరికీ చిరపరిచితమైన వారు ఆయన.

70వ దశకం నుంచి సీరియస్‌గా కవిత్వం రాస్తున్న కవి అని రాస్తే అది ఆయన్ని సంపూర్ణంగా ఆవిష్కరించినట్టు కాదు. అది ఒక ముఖం మాత్రమే! ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు నెలకొల్పి విసుగూ విరామం లేకుండా 35 ఏళ్ల నుంచి ఉన్నత ప్రమాణాలతో నిర్వహిస్తున్న కవితా ప్రేమికుడు అందామా అంటే అది కూడా సంపూర్ణంగా ఆవిష్కరించదు. అది రెండో ముఖం మాత్రమే. వేలాది పుస్తకాలను చదివి కవిత్వాన్ని తనలో జీర్ణించుకుని, వాటన్నింటినీ విశ్లేషించి ఆధునిక కవిత్వ చరిత్రలో గణనీయమైన కృషి చేసిన విమర్శకుడందామా అంటే అది కూడా ఆయన మరో ముఖం మాత్రమే! వీటన్నింటికీ మించి కవులన్నా కవిత్వం అన్నా పిచ్చి ప్రేమను వ్యక్తం చేస్తూ ఎంతోమంది యువకులను ఉత్తమ కవులుగా తీర్చిదిద్దే గురువు ఆయన. ఇది నాలుగో ముఖం. ఆధునిక కవిబ్రహ్మ అనడానికి, అనిపించుకోవడానికి రాధేయకు తగిన అర్హత ఉంది.

డా.ఉమ్మడిశెట్టి రాధేయ 1.5.1955న కడప జిల్లా ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో ఒక సామాన్య దిగువ మధ్య తరగతి చేనేత కుటుంబంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు ఉమ్మడిశెట్టి గంగిశెట్టి, నాగమ్మ గార్లు. వీరికి బాల్యం నుంచే ప్రకృతి పట్ల, తెలుగు భాష పట్ల ఎనలేని ప్రేమ. 1972లో అభ్యుదయ భావాలతో రాసిన తొలి కవిత అచ్చయింది. 1978లో మరో ప్రపంచం కోసం కవితా సంపుటితో తెలుగు కవితా ప్రపంచంలో తనదైన ఉనికిని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణాల వల్ల యూనివర్సిటీలో చేరి చదువుకోలేక పోయారు. 1982లో ఉపాధ్యాయ వృత్తిలో చేరిన తర్వాత స్వయంకృషితో తెలుగులో ఎం.ఏ., పిహెచ్‌డి చేశారు. ఉపాధ్యాయుని గా, జూనియర్ లెక్చరర్‌గా, డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకునిగా, తెలుగు శాఖాధిపతిగా తెలుగు భాషకు సేవలందించి 2013లో ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం అనంతపురంలో స్థిరపడ్డారు.

ఒకటో ముఖం

"కవిత్వం నాకు కన్ను మూత పడని జ్వరం
కవిత్వం నా కనురెప్పల మీద వాలిన ఒక నమ్మకమైన కల
ఒక్క వాక్యం నా గుండె లోతుల్లోంచి పెల్లుబికి రావాలంటే
నేనెన్ని రాత్రుల నిద్రనో తాకట్టు పెడతాను" అంటూ కవిత్వానికి తన అనుభూతిలోంచి నిర్వచనాన్నిచ్చిన రాధేయ కవిగా ఎంతో పేరు ప్రతిష్టలు సంపాదించారు. జీవితంలో తనేం చూసాడో అదే కవిత్వంగా రాశాడు తను ఏం చేశాడో అదే కవిత్వం చేశాడు. రాయలసీమలో పద్య కవిత్వం రాజ్యమేలుతున్న సమయంలో వచన కవిగా ప్రారంభమై నిలదొక్కుకొని తనకంటూ సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు.

సందర్భం

తన పుట్టి పెరిగిన రాయలసీమ దైన్యాన్ని 'క్షతగాత్రం' వచన కవితా సంపుటిలో అక్షరీకరించారు. ఇప్పటివరకు 7 వచన కవితా సంపుటాలను ప్రచురించారు. ఎనిమిదో సంపుటి త్వరలో వెలువడబోతోంది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో బాగా గమనించినట్లయితే కవులకు వాళ్లు రాసిన దీర్ఘ కవితలు చెరగని కీర్తిని సంపాదించి పెట్టాయి. రాధేయకు మగ్గం బతుకు దీర్ఘ కవిత ఎక్కువ పేరు సంపాదించింది. రాధేయ బతుకు మూలాల్లోంచి, తను చూసిన జీవిత పార్శ్వాల్లోంచి, తాను ఎదుర్కొన్న సమస్యల సుడిగుండాలు నేర్పిన గుణపాఠాల్లోంచి, ప్రపంచీకరణ మూలంగా కనుమరుగైపోతున్న నేతన్నల కన్నీళ్ళ మంటలలోంచి మగ్గం బతుకు పురుడు పోసుకొంది. మరో వందేళ్ల తర్వాత అయినా సరే రాధేయను మగ్గం బతుకు కవిగా తెలుగు సాహిత్య లోకం గుర్తించుకుంటుంది.

"ఇది మా యథార్థ కథ
చేనేత చిత్ర పటంలో విరిగిన మగ్గం వ్యధ
చెమట చుక్కలన్నీ రాశీభూతమై
కన్నీటి మడుగులైన కథ
సగం దేహం గుంటలోనూ
సగం ప్రాణం కళ్ళలోనూ నిలుపుకొని
ఆర్తిగా చేయిసాచే అన్నార్తుల కథ"

రాధేయ మరో దీర్ఘ కవిత సత్యారాధేయం. ఇది స్మృతి కావ్యం. భార్య సత్యాదేవి దూరం అవ్వడం రాధేయ జీవితంలో ఎవరూ పూరించలేని ఖాళీ. ఆయన జీవితమంతా పరుచుకున్న పరమ సత్యం సత్యాదేవి. రాధేయ పుస్తకాలు చదివితే మనల్ని ఆయనకు దగ్గర చేస్తాయి. కానీ మీరు ఒక్కసారైనా రాధేయ గారి ఇంట్లో అడుగుపెడితే సత్య గారిని మర్చిపోరు. ఆమె చూపించే ఆప్యాయత, కల్మషం లేని వ్యక్తిత్వం కట్టిపడేస్తుంది. లోపల బయట ఒకేలా ఉన్న వ్యక్తులు చాలా తక్కువ. అటువంటి ఆమె లేని లోటు, వేదనలో నుంచి పుట్టినదే సత్యారాధేయం. జీవితంలో అనేక సందర్భాల్లో ఆయన వెన్నంటి ఆత్మలా ఆమె ఉన్న తీరు మనల్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తుంది. కవిత్వాన్ని కూతురుగా భావించి ఒక పెళ్లి చేశామనుకుందామనే ఆమె వ్యక్తిత్వం మనల్ని కదలనివ్వదు. స్మృతి కవిత్వంలో సత్యారాధేయంది ఒక విశిష్ట స్థానం.

"ఇది క్షతగాత్రుని శ్వేతపత్రం
ఒక వియోగి అంతర్థానం
తోడు కోల్పోయిన ఓ క్రౌంచ పక్షి దీనాలాపం
చెలరేగిన పెను తుఫానులో
చిక్కుబడిన ఓ బతుకు ఒడ అంతర్యుద్ధం
ఎగిరిపోయిన ప్రాణహంసతో
ఒంటరి నెలవంక సంభాషణం"

రెండో ముఖం

విమర్శక సంఘంలోకి కాస్త ఆలస్యంగానే అడుగు పెట్టారు రాధేయ. అయినప్పటికీ భావితరాలకు పనికివచ్చే విలువైన వ్యాసాలను ఎన్నింటినో రాశారు. వచన కవిత్వంలో ఉన్న వస్తు వైవిధ్యాన్ని సమీకరించి సంగ్రహపరచి మన ముందు ఉంచారు. ఒకే వస్తువును వివిధ కవులు ఏ దృక్కోణంలోంచి పరిశీలించారో, ఎలా కవిత్వంగా మలిచారో, వారి శిల్ప రీతులు ఎలా ఉన్నాయో పరిచయం చేశారు. అమ్మ, నాన్న, చెట్టు లాంటి సాధారణ వస్తువుల దగ్గర నుంచి కుర్చీ, చెప్పులు, పెట్టె ఇలాంటి అరుదైన వస్తువుల మీద వచ్చిన కవిత్వాన్నంతా ఒకచోట పోగేసి విశ్లేషించారు. ఆధునిక కవిత్వాన్ని అధ్యయనం చేసేవారు, వివిధ విధానాలను తెలుసుకోవాలనుకునేవారు ఈ వ్యాసాలను చదవడం ద్వారా ఎనలేని జ్ఞానాన్ని పొందగలరు. వివిధ పత్రికల్లో అచ్చయిన ఈ వ్యాసాలను నాలుగు సంపుటాలుగా మన ముందుకు తెచ్చారు. సంస్థలు, సమూహాలు చేయాల్సిన పనిని ఒక్కడే ఒంటి చేత్తో పూర్తి చేశారు. ఆ పుస్తకాలు : 1. కవిత్వం ఓ సామాజిక స్వప్నం – 2010, 2. కవిత్వం ఓ సామాజిక సంస్కారం –2011, 3. కవిత్వం ఓ సామాజిక సత్యం– 2013. 4. కవిత్వం ఓ సామాజిక చైతన్యం–2015.

ఒక వస్తువుని తీసుకొని దాని గురించి వచ్చిన కవిత్వాన్ని అంతా వ్యాఖ్యానించడం మొదటి రకమైతే, ఒక కవి యొక్క మొత్తం రచనల మీద సమగ్ర వ్యాసాలు రాయడం రెండో రకం. ఈ క్రమంలో తెలుగునాట సుప్రసిద్ధులుగా ఉన్న కవులను ఎంతోమందిని గురించి వ్యాసాలు రాసి, పత్రికలలో వేయించి, పుస్తకం గాను రూపొందించారు. ఒక కవి గురించి మొత్తం పుస్తకాలు చదివే తీరిక లేనప్పుడు కవి తత్వాన్ని సారభూతంగా తెలుసుకోవడానికి ఈ వ్యాసాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అలా మూడు పుస్తకాలు వచ్చాయి. అవి : 1. అవగాహన 2017 2. వివేచన 2021 3. విశ్లేషణ 2022

రాధేయ నిర్వహిస్తున్న ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు 30 సంవత్సరాల ఉత్సవ సందర్భంగా అవార్డు పొందిన పుస్తకాల మీద ఆయనే వ్యాసాలు రాసి 'మూడు పదులు ముప్పై కావ్యాలు (2018)' అనే గ్రంథాన్ని ప్రచురించారు. సత్యారాధేయం అనే స్మృతి కావ్యం మీద మిత్రులు, ఆత్మీయులు అందించిన అభిప్రాయాలు సంకలించిన 'సాంత్వనమ్' అనే పుస్తకం త్వరలో రాబోతోంది.

మూడో ముఖం

చాలీచాలని జీతం, ముగ్గురు పిల్లలతో కూడిన కుటుంబం– ఇదీ రాధేయ ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డు స్థాపించే నాటికి వారి పరిస్థితి. కానీ ఇవేమీ వారికి అడ్డంకులుగా భావించక, ఆర్థిక భారాన్ని సైతం ఆనందంగా ఆహ్వానించారు. ఎవరినీ ఒక్క పైసా అడగకుండా తన కష్టార్జితంలోంచి పొదుపు చేసి అవార్డును 1988 నుంచి నడుపుతూనే ఉన్నారు. అవార్డుకు నోటిఫికేషన్ ఇవ్వడం దగ్గర నుంచి, పుస్తకాలను తీసుకోవడం నుంచి, న్యాయ నిర్ణయాలకు పంపడం, వారి నిర్ణయాన్ని అనుసరించి పారదర్శకంగా విజేతను ప్రకటించడం, సభను విజయవంతంగా నిర్వహించడం, కవికి వారి కుటుంబానికి ప్రేమ పూర్వక ఆతిథ్యమిచ్చి గౌరవించడం వరకు చాలా పద్ధతిగా ఎటువంటి ప్రలోభాలకు చోటు లేకుండా నిర్వహిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధ కవులుగా గుర్తింపు పొందిన వారంతా తొలి రోజుల్లో ఉమ్మడిశెట్టి అవార్డును పొందినవారేనని చెప్పవచ్చు. ఈ అవార్డును తెలుగు కవులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటారు.

నాలుగో ముఖం

రాధేయ ఎంతోమంది యువకులను చేరదీసి, వారి చేత ఎన్నో పుస్తకాలను చదివించి, కవిత్వం లోతుపాతులు నేర్పించి తనంతటివారిగా తీర్చిదిద్దారు. అధ్యాపక వృత్తి కావడం చేత ప్రత్యక్ష విద్యార్థులు, పరోక్ష విద్యార్థులు వారి వద్ద కవిత్వ మెలకువలు తెలుసుకునేవారు. రాధేయ శిష్యుల్లో ప్రముఖంగా చెప్పుకోదగిన వారు డాక్టర్ పెళ్లూరు సునీల్, డాక్టర్ సుంకర గోపాలయ్య, దోర్నాదుల సిద్ధార్థ. గురువు గారి స్ఫూర్తితో 'డాక్టర్ రాధేయ కవితా పురస్కారం' నెలకొల్పి గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు.

తన కవిత్వానికి, విమర్శకు రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలో అనేక సన్మానాలు, పురస్కారాలు అందుకున్నారు. 2003లో జరిగిన జాతీయ కవి సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగు భాషా కవిగా ఎంపికై, గుజరాత్‌లోని రాజ్ కోటలో జరిగిన సర్వభాషా కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆయన మగ్గంబతుకు ఇంగ్లీష్, హిందీ భాషల్లో కూడా అనువాదమైంది. ఈ పుస్తకంపై రెండు ఎంఫిల్స్ వచ్చాయి. 'రాధేయ కవిత్వం సమగ్ర పరిశీలన' అంశం మీద పరిశోధన చేసి 2008లో డా.తన్నీరు నాగేంద్ర పిహెచ్‌డి పొందారు.

"అక్షరాలు వెంట రాకుంటే
అడుగు ముందుకెయ్యలేను
అక్షర సైన్యం నా వెంట నడిస్తే
నా సర్వస్వం కోల్పోయినా లెక్కచేయను
నా శ్వాస ఆగిపోయి
ఈ తెప్ప నన్ను ఏ రేవులోకి చేరవేసినా
అక్కడ పచ్చని మొక్కై మళ్లీ ప్రాణం పోసుకుంటాను
కడదాకా రాస్తాను
నా కన్నీటి తడి ఇంకిపోయే దాకా రాస్తాను"

ఇదీ, డాక్టర్ రాధేయ సారస్వత చింతన.

(డాక్టర్ రాధేయకు ఈనెల 5వ తేదీన అమృతలత జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేసిన సందర్భంగా)

– డా. పెళ్ళూరు సునీల్
94402 55647

రాయల వ్యక్తిత్వ ఆవిష్కరణే రాయరత్న మంజూష

"భాషలొక పది తెలిసిన ప్రభువు చూచి భాషయననిధి యని చెప్పబడిన భాష" అని విశ్వనాథ సత్యనారాయణ గారు అటు రాయలను, ఇటు తెలుగు భాషను ప్రశంసించారు. అలాంటి తెలుగు భాషలో ఆ రాయల వారే రాసిన అద్భుత ప్రబంధం ఆముక్తమాల్యద. ఈ గ్రంథరాజం దుర్గమ వనాంతర్గతమైన ఓ మధుర ఫలం. దానిని పొందడానికి వేదం వెంకటరాయ శాస్త్రి వేసిన మార్గం సంజీవని వ్యాఖ్య. దానికి తుమ్మపూడి కోటేశ్వరరావు గారి సౌందర్య లహరి వ్యాఖ్య ఆ మార్గాన్ని మరికొద్దిగా వెడల్పు చేసినది. 21వ శతాబ్దపు నూతన బా(పా)టసారులకు ఆ మధుర ఫలాన్ని సులువుగా అందుకోవడానికి వారిద్దరూ వేసిన ఆ మార్గాన్ని మరింత కంటక రహితం చేసిన పుస్తకమే ఈ రాయరత్న మంజూష. దీని రచయిత గార రంగనాథం. ఈయన ఉద్యోగ విరమణ చేసిన తెలుగు పండితుడు. ఒక విశ్రాంత ఉద్యోగి పిల్లలు, వాళ్ళ సంపాదనలు, వాళ్లసెటిల్మెంట్స్... ఇవన్నీ బాగుంటే భజనలు చేసుకుంటోనో, భక్తులు గానో మారి రోజులను దొర్లించుకుంటూ కాలక్షేపం చేసుకుంటున్న రోజులు ఇవి. కానీ ఈయన మాత్రం ఉద్యోగ విరమణ తర్వాత 'రాజాం రచయితల వేదిక' అనే సాహిత్య సంస్థను స్థాపించి, ప్రతి నెల నిర్విఘ్నంగా ఒక సాహిత్య సమావేశం ఏర్పాటు చేసి, విజయనగరం జిల్లా రాజాం ప్రాంతంలో సాహిత్య వాసనలను వెద జల్లిస్తున్నారు. సంస్థ నిర్వహణనే కాకుండా, తాను కూడా సాహిత్య, సామాజిక, చారిత్రిక అంశాలపై పరిశోధన గావించి పద్యమో, కవితో, కథో, వ్యాసమో రాస్తూ, తన సామాజిక రుణాన్ని తీర్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా రాస్తున్న క్రమంలో తన పేరుకు సంబంధి అయిన కావ్యం, సాహితీ సమరాంగణ చక్రవర్తి కృష్ణ రాయలు రాసిన ప్రబంధ రాజం ఆముక్తమాల్యదపై దృష్టిపడి, నాలుగేళ్ల పాటు తీవ్రమైన పరిశోధన చేసి, అందులో ఉన్న సామాజిక, సాహిత్య అంశాలను ఒక కొత్త ఎఱుకతో 30 వ్యాసాలుగా రాశారు. ఆ వ్యాసాల విలువనెరింగి, గుంటూరు వాస్తవ్యులు బొమ్మిడాల కష్ణమూర్తి తన సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ముద్రణ చేయించారు.



పుస్తకం

"ఆముక్తమాల్యద అంటే అందరికీ భయమే మీకు మాత్రం చాలా చనువు ఏర్పడింది" అంటారు బేతవోలు వారు వారి ముందుమాటలో ఈ రచయిత గురించి. నారికేళ ఫలపాకమైన ఈ ప్రబంధంలో సామాజిక, సాహిత్య విషయాలను వెలికి తీసి, వ్యాసరత్నాలుగా ఈ మంజూషలో పెట్టి, దానిని రాయ రత్న మంజూష అను పేరుతో సరళమైన సాహిత్య లోకానికి అందించారు రంగనాథం. ఈ మంజూష తెరవడానికి లబ్ద ప్రతిష్టులైన కె.శ్రీనివాస్ 'కృష్ణరాయ ద్వాత్రంశిక' పేరుతోనూ, బేతవోలు రామ బ్రహ్మం 'అభినందన' పేరుతోనూ, మేడూరి సూర్య సత్యనారాయణ మూర్తి 'మంజూషలో చిరంజీవి' పేరుతోనూ ముందు మాటలు అందించారు.

"లోక వృత్త జ్ఞానము, శాస్త్ర పాండితి, శబ్ద జ్ఞానము, చందస్సు, నిఘంటు, స్మృతి, పురాణ, ఇతిహాసాగమ, తర్క నాట్యార్థ కామ యోగాది గ్రంథములయు, కాళిదాసాది కవుల కావ్యములయు తత్వమున ఎత్తును అడుగును తాకిన పరిచయము, వ్యుత్పత్తి, అభ్యాసము చేతను నిండు సంస్కారం పొందినట్టిది రాయని ప్రతిభ. ఇందులకు ఆముక్తలో ప్రతి వాక్యమును, ప్రతి పదమును తార్కాణమే." ఆముక్తమాల్యదకు ఉపోద్ఘాతము రాస్తూ నేలటూరి రామదాసు అయ్యంగార్ రాసిన మాటలివి. వాటినన్నిటిని ఈ మంజూషలో వ్యాసాలు నిరూపించాయి. అందులో కథను క్రమానుగతంగా అందించిన వ్యాసాలు, వర్ణనలో భాగంగా రాయలు ప్రకృతిని పరిశీలించిన విధానాన్ని వివరించిన వ్యాసాలు, మత చర్చను లేపిన వ్యాసాలు, ఆనాటి సాంఘిక జీవితాన్ని పరిశీలించిన వ్యాసాలు, ముఖ్యంగా 'కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి' అన్న నానుడిని నిజం చేశాడా అన్నట్టు రాయలు ఆనాటి రైతు జీవితాన్ని వర్ణించిన తీరు, రైతుకు రాయలు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించిన 'రైతు జీవితం' వ్యాసం, ఆనాటి సాంప్రదాయాలు, రాయలకున్న శాస్త్రజ్ఞానం, రాయల రచనావైచిత్రి, ఆయన పద ప్రయోగం, ముఖ్యంగా రిన్గణా అన్న ఒక్క పదంపై ఒక వ్యాసమంతటి చర్చ, సంగోరు, జాలి, గరగ మొదలగు జానపదుల పదాలను కావ్యంలో వాడటం, ఉత్ప్రేక్షాలంకారంపై రాయలకున్న మక్కువను నిరూపించడం, ఆముక్తమాల్యద ఆధారంగా రాయల వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం, అశ్వాసాంత పద్యాల ఆధారంగా రాయలు చేసిన యుద్ధాలను వరస క్రమంలో వివరించడం, రాయలు తెలుగు వాడే అన్న విషయాన్ని రూఢీపరచడానికి తనకున్న పారామీటర్స్‌ను ఉపయోగించి నిరూపించడం, అలాగే వేదం వారి సంజీవని వ్యాఖ్యలో ఉన్న కొన్ని అసంగతాలను వినయపూర్వకంగానే విన్నవించడం, 'రాయలు తాను చూడనిది ఏదీ రాయలేదు. చూచినదంతా కవిత్వీకరించాడు." అని తీర్మానించి రాయలు రాసిన ప్రతి కోణాన్ని నిశితంగా పరిశీలించి, మంచి పరిశోధనాత్మక వ్యాసాలను ఈ పుస్తకం ద్వారా మనకు అందించారు రంగనాథం.

అలాగే తనకు స్పష్టత లేని విషయాలను, స్పష్టత ఉన్న వారితో చర్చించి నిర్ణయించడం ఉదాహరణకు 'గోసంగి' పదవిషయంలో ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారితో చర్చించి సరైన అర్థాన్ని మనకు అందించారు. కొన్ని అంశాలను రైతు రాయలు పుస్తకం వెలువరించిన గుత్తి చంద్ర శేఖర రెడ్డి గారితో చర్చించడం చూస్తే, రచయిత ఎటువంటి ఆభిజాత్యానికి పోకుండా సరైన విషయాలను రూఢీ పరుచుకొని అందించడానికి ప్రయత్నం చేశారు. పచ్చని పట్టు బొంతపై సువర్ణ ఖడ్గాన్ని పక్కనపెట్టి, ఘంటాన్ని చేతబట్టి లేఖకుడిగా ఉన్న రాయల వారి చిత్రం ముఖచిత్రం గా ఉన్న ఈ పుస్తకంలో ప్రతి వ్యాసం ప్రారంభంలోనూ, కొన్ని వ్యాసాల చివరన ఖాళీగా ఉన్నచోట 38 అందమైన చిత్రాలను ముద్రించారు. అందులో 26 బొమ్మలు రాయల సంబంధి దేవాలయాల్లో ఉన్న ప్రతిమలకు ఫొటోలు. ఇందులో 17 వివిధ ప్రదేశాల్లో ఉన్న రాయల శిలా ప్రతిమలే. 12 బొమ్మలు ప్రసిద్ధ చిత్రకారులైన బాపు, అంట్యాకుల పైడిరాజుల గీతల్లో వచ్చిన చిత్రాలు. ఇంత అందంగా అర్థవంతంగా ఉన్న ఈ రాయరత్న మంజూషను ఎంతో శ్రమకోర్చి మనకు అందించిన రచయిత అభినందనీయులు.. ఇది సాహిత్య అభిమానులందరి స్వీయ గ్రంథాలయంలో తప్పక చేరాల్సిన పుస్తకం. ఈ పుస్తకం ధర రూ.300, రచయిత మొబైల్ నెం. 98857 58123.

– ఆల్తి మోహనరావు,
99638 95636

తడి కళ్ళతో ...

ఆ రోజు
వరద వచ్చింది
తర్వాత రోజు
పులిహోర వచ్చింది
అప్పుడే
సుంకులమ్మ గుడి ముందు కూర్చొని
తడి కళ్ళతో
గర్భగుడిలోని అమ్మను చూస్తూ
ఆ వేడి పులిహోరను తిన్నాము.

వరద గుర్తుకు వచ్చిన ప్రతిసారీ
ఆ దృశ్యం కళ్ళ ముందు తిరుగుతుంది
హృదయాన్ని బరువెక్కిస్తుంది!

– లక్ష్మి కందిమళ్ళ

విర్రవీగుతున్న కాలం

ఆకలికి అవస్థలే కాటికీ అవస్థలే
కన్ను తెరిచి మూసే వరకు
కాలనికి ఎంత ఎదురీదినా
మన సమయానికి గొళ్ళెం పెడుతూ
నల్లని మసిగుడ్డతో నిద్రపూయిస్తుంది..!

ఎన్నో ఏడ్పులు పెడబొబ్బలు
ఊపిరి నిలుపుకోడం కోసం
కడుపు నింపుకోడం కోసం...
కాలానికి చికిత్స చేసిన వైద్యులెవరో నేడు లేరు
కాబోలు
విచ్చలవిడిగా విరుచుకుపడుతూ
ఎందర్నో విధి వంచితులను చేస్తూ
విధ్వంసకర విధానాలను అమలు చేస్తుంది...!
కాలం చాలా విర్రవీగుతుంది
నాకంటే తోపు ఎవడూ లేడని
నిత్య యంత్రమై కదులుతూ ...
జీవితాలను కదిలిస్తూ కబళిస్తోంది..!

కాలానికి కొన్ని రోజులు స్క్రూ బిగించాలి
లేకపోతే ఈ నట తాంత్రిక కాల ప్రవాహం
ఇంకెంతటి ప్రమాదాల్ని సృష్టిస్తుందో...!

అన్యాయాలకు అండగా నిలుస్తూ
అక్రమాలకు నేనే మొదటి పాదమంటూ
మనిషి ప్రాణాన్ని మూత్రం వదిలినంత సులువుగా
మట్టిలోకి కలిపేసుకుంటుంది...
ఎందరో ఆర్తనాద ఘోషలు వింటూ
హాయిగా నిద్రిస్తుందేమో!
కాలం గుండెకు ఎన్ని స్టంట్లు వేశారో
మళ్ళీ మళ్ళీ బతుకుతూ ఎన్నో దీపాలను ఆర్పేస్తుంది
చితిమంటలను
తను ప్రమిదగా ఆరాధించుకుంటుంది..!

కాలం ఎవర్ని ఎపుడు ఎలా మారుస్తుందో
ఎవరికీ తెలీదు
కాలానికి వయస్సుతో పని లేదు
తనతో మజిలీ చేసినందర్ని ధరణికి ఆలింగనాలుగా అందిస్తూ ఆనందిస్తుంది..!

– చేగువేరా హరి
995131071

11న శ్యామ ఆవిష్కరణ

రవీంద్రనాథ్ టాగోర్ కవిత్వ తెలుగు అనువాదం 'శ్యామ' పుస్తకాన్ని మార్చి 11 శనివారం సాయంత్రం 4 గంటలకు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత డాలపాపినేని శివశంకర్ గుంటూరు బృందావన్ గార్డన్స్‌లోని అన్నమయ్య గ్రంథాలయ ప్రాంగణంలో ఆవిష్కరిస్తారు. కాట్రగడ్డ దయానంద్ అధ్యక్షత వహించే ఈ సభలో కవిత్వ అనువాదకులు కందిమళ్ళ శివప్రసాద్, డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, శ్రీరామకవచం సాగర్, డా. ఆరేటి కృష్ణ కుమారి, డా.రావి రంగారావు వక్తలుగా పాల్గొంటారు.

– కందిమళ్ళ శ్రీరామ్

తెలుగు సాహిత్యం - పర్యావరణ చైతన్యంపై సదస్సు

ప్రభుత్వ సిటీ కళాశాల (నయాపూల్, హైదరాబాద్), తెలుగు శాఖ ఆధ్వర్యంలో మార్చి 9,10 తేదీలలో తెలుగు సాహిత్యం–పర్యావరణ చైతన్యం అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది. పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధనా సంస్థ ఆర్థిక సౌజన్యంతో కళాశాల ఆజామ్ హాల్లో జరిగే ప్రారంభ సభలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా, మున్సిపాల్ పరిపాలన, నగరాభివృద్ధి విభాగం, తెలంగాణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్, వాణీ ప్రసాద్, డా.మామిడి హరికృష్ణ, దుశ్చర్ల సత్యనారాయణ అతిథులుగా పాల్గొంటారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. బాల భాస్కర్ అధ్యక్షత వహిస్తారు. డా. నాగసూరి వేణు గోపాల్ కీలకోపన్యాసం చేస్తారు. గౌరీ కృపానందన్, ఆచార్య కొలకలూరి ఆశాజ్యో, ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారు.

– డా.కోయి కోటేశ్వర రావు,
డా.జె.నీరజ
తెలుగు శాఖ

ప్రజాశక్తి
www.prajasakti.com

ఇక టోల్ బాదుడు?

- 10 శాతం వరకూ పెంపునకు ఎన్‌హెచ్‌ఎఐ కసరత్తు

న్యూఢిల్లీ : కొన్ని రోజుల క్రితం మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ ధర పెంచిన కేంద్ర ప్రభుత్వం ఈసారి టోల్ ఛార్జీలను పెంచడానికి రంగం సిద్ధం చేస్తుంది. దీంతో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ హైవేలపై వెళ్లే ప్రయాణికులపై మరింత భారం పడనుంది. ఏప్రిల్ 1 నుంచి టోల్ ఛార్జీలను 5 శాతం నుంచి 10శాతం మేర పెంచేందుకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఎఐ) సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారం ప్రతి ఏటా టోల్‌రేట్లను సవరిస్తుంటారు. ప్రస్తుత పరిస్థితులు, వినియోగదారుల సంఖ్య, గతంలో వసూలైన టోల్ రుసుముల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు. టోల్ వసూళ్ల విషయంలో మార్పులు చేస్తూ ఎన్‌హెచ్‌ఎఐ కేంద్ర రోడ్డు, రవాణాశాఖకు ప్రతిపాదనలు పంపుతుంది. మార్చి చివరి వారం నాటికి దీనిపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంటుంది. ఈ మేరకు కార్లకు, సాధారణ వాహనాలకు ఎంత రుసుము వసూలు చేయాలి? భారీ వాహనాలకు ఎంత మేర వసూలు చేయాలన్న దానిపై అన్ని రాష్ట్రాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తుంది. ఏప్రిల్ 1 నుంచి కొత్త ఛార్జీలు అమల్లోకి వస్తాయి. ఇటీవలే ప్రారంభమైన ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవే మార్గంలోనూ టోల్‌రేట్లు పెంచే అవకాశముంది.

క్యూబా, పాలస్తీనాలకు సంఘీభావం

- ఐప్సో తీర్మానం
- ముగిసిన జాతీయ మహాసభ
- నూతన నాయకత్వం ఎన్నిక

ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న ఎన్. సతీష్‌కుమార్

చండీగఢ్ : క్యూబా, పాలస్తీనాలకు సంఘీభావం తెలుపుతూ, రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని నివారించాలని కోరుతూ అఖిల భారత శాంతి సంఘీభావం సంఘం (ఐప్సో) జాతీయ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సోషలిస్టు దేశమైన క్యూబాపై అమెరికా పెత్తనం చెలాయిస్తూ, ఆంక్షలు విధిస్తోందని పేర్కొంది. పాలస్తీనా దేశాన్ని ఆక్రమించుకునే దిశగా ఇజ్రాయిల్ దాడులు చేస్తోందని విమర్శించింది. క్యూబా, పాలస్తీనా దేశాలకు మద్దతుగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని స్పష్టం చేసింది. రష్యా ఉక్రెయిన్ దేశాల మధ్య సాగుతూ ఉన్న యుద్ధం నివారించాలని తీర్మానించింది. స్థానిక బార్ కౌన్సిల్ భవన్‌లో రెండు రోజులుగా జరుగుతున్న అయిప్సో జాతీయ మహాసభలు ఆదివారం సాయంత్రంతో ముగిశాయి

ఆదివారం నాడు కార్యక్రమంలో ప్రపంచ దేశాల్లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, మతోన్మాదం, కోవిడ్ తదనంతర పరిస్థితులు, తదితర అంశాలతోపాటు అయిప్సో పటిష్టతపై చర్చలు జరిగాయి. వివిధ రాష్ట్రాల నుండి హాజరైన ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

అందరికంటే చిన్న వయసు ప్రతినిధిగా ఎస్‌ఎఫ్‌ఐ నుంచి తమిళనాడుకు చెందిన మదుల హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న హిందూ మతతత్వ, ఆర్‌ఎస్‌ఎస్ విధానాలు, ఒకే దేశం ఒకే ఎన్నికలు, ఒకే భాష పేరుతో ప్రజల మధ్య ఉన్న ఐక్యతకు విఘాతం కల్గిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సంక్షోభం సమయంలో కార్పొరేట్ వర్గాలు లబ్ధి పొందగా పేద, మధ్య తరగతి వాళ్ల విద్య ఉపాధికి సైతం దూరం అయ్యారని తెలిపారు.

కోవిడ్ నివారణలో క్యూబా, రష్యా దేశాలు ముందుగా వ్యాక్సిన్ తయారీలో అగ్రస్థానంలో ఉండగా, మోడీ పాలకులు మాత్రం ఆవును తెర పైకి తెచ్చి గో మూత్రం, పేడ, గో మాత అంటూ తప్పుడు సంకేతాలు ఇస్తూ ఉన్నారని అన్నారు. ఇటువంటి వాటిపై ప్రజల్లో చైతన్య పరిచి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రతినిధుల సభకు అధ్యక్ష వర్గంగా డి .సుధాకర్, సిపి నారాయణ, సునీత, యాదవ రెడ్డి వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్.సతీష్ కుమార్ చర్చల్లో పాల్గొన్నారు. కర్రసాము, కత్తి యుద్ధాలు, యుద్ధకళలు, పంజాబీ వేష ధారణలో నత్యాలు ఆకర్షించాయి.

ఐప్సో నూతన నాయకత్వం ఎంపిక

ఐప్సో జాతీయ మహాసభల సందర్భంగా సాయంత్రం నూతన నాయకత్వాన్ని జాతీయ నాయకులు పల్లబ్ సేన్ గుప్త ప్రతిపాదించారు. 81 మంది ఎగ్జిక్యూటివ్, 31 మంది ఆఫీస్ బెరర్స్ తో కలిపి మొత్తం 131 మంది కౌన్సిల్‌లో ఉన్నారు.

అధ్యక్షవర్గంగా నిలోత్పవ్ బసు, పల్లవ్ సేన్ గుప్తా, డి సుధాకర్, రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా ఆర్ అరుణ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శులుగా సిపి సంతోష్ కుమార్, అంజన్ బెరా, 13 మంది ఉపాధ్యక్షులు 13 మంది కార్యదర్శులు ఎంపికయ్యారు. ఏపి రాష్ట్ర మహాసభ జరగ వలసి ఉన్నందున కమిటీలో ఖాళీలు ఉంచారు.

ఇమ్రాన్ అరెస్టుకు యత్నం... ఉద్రిక్తత

- 7లోపు హాజరవుతారనే హామీతో పోలీసులు వెనక్కి
- అన్యాయాలపై పోరాడకపోతే బానిసత్వంలోకి : ఇమ్రాన్

లాహోర్ : పాకిస్థాన్ మాజీ ప్రధాన మంత్రి, తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ అరెస్టు ఆదివారం తృటిలో తప్పింది. ఈ నెల ఏడు లోపు కోర్టుకు ఇమ్రాన్‌ఖాన్ హాజరవుతారని ఆయన న్యాయబృందం ఇచ్చిన హామీతో ఇస్లామాబాద్ పోలీసులు వెనక్కి వెళ్లారు. దీంతో ఆదివారం లాహోర్‌లోని ఇమ్రాన్ ఖాన్ నివాసం వద్ద కొన్ని గంటలపాటు కొనసాగిన ఉద్రిక్తతలు పరిస్థితులు చల్లారాయి. తోషాఖానా కేసులో మూడు సార్లు విచారణకు పిలిచినా ఇమ్రాన్ ఖాన్ హాజరుకాకపోవడంతో సెషన్సు కోర్టు ఇమ్రాన్‌కు వ్యతిరేకంగా నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రధాన మంత్రి పదవిలో ఉండగా విదేశీ పర్యటనల్లో వచ్చిన బహుమతులను విక్రయించారనే ఆరోపణలు ఇమ్రాన్ ఖాన్ ఎదుర్కొంటున్నారు. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసి ఈ నెల 7వ తేదీ నాటికి న్యాయస్థానం ఎదుట హాజరుపర్చాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేసేందుకు ఇస్లామాబాద్ పోలీసులు లాహోర్‌లోని జమాన్ పార్క్ రెసిడెన్సీకి చేరుకున్నారు. అప్పటికే వందలమంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఇమ్రాన్ నివాసం ఎదుట గుమిగూడారు. తమను అడ్డుకుంటే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించినా వారు వెనక్కి తగ్గలేదు. ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్టు చేస్తే నిరసనల్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తత కొనసాగింది. పోలీసులు ఇమ్రాన్‌ఖాన్ కోసం నివాసం బయటే ఉండిపోయారు. చివరికి ఈ నెల 7లోగా కోర్టుకు హాజరవుతారనే హామీతో వెనక్కి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ దేశాధినేతలు చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడకపోతే దేశం బానిసగా మారుతుందన్నారు. 'పాకిస్థాన్ ప్రపంచ వ్యాప్తంగా ఎందుకు విమర్శలకు గురవుతుందో తెలుసుకోండి. అవినీతికి పాల్పడి అరెస్టవుతున్న నేతను ప్రధానిని చేయడం వల్లే పాకిస్థాన్ దిగజారిపోయింది. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ బజ్వా ఆయన్ను కాపాడి.. ప్రధానిని చేశారు. ఇంటీరియర్ మినిస్టర్‌పైనా హత్యారోపణలు ఉన్నాయి. అసిఫ్ జర్దారీ ఓ హంతకుడు. ప్రభుత్వంలోని అగ్ర నేతలే నేరస్థులైతే.. ఇక దేశం ఏమవుతుంది? ఇలాంటి తప్పులకు వ్యతిరేకంగా నిలబడకపోతే దేశం బానిసగా మారుతుంది. పాకిస్థాన్ ఇప్పుడు అప్పుల స్థితికి చేరింది. దేశానికి ఇదో గడ్డు కాలం. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. పాకిస్థాన్ చరిత్రలోనే రికార్డు స్థాయిలో అత్యధిక ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు నలిగిపోతున్నారు. ప్రభుత్వాధినేతలు తమ సంపదను విదేశాల్లో ఎంత దాచుకున్నారో ప్రపంచానికి తెలుసు. వజీరాబాద్‌లో నాపై జరిగిన హత్యా యత్నం వెనుక అధికారంలో ఉన్నవారంతా ఉన్నారు' అని అన్నారు. ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇంటీరియర్ మంత్రి రానా సనావుల్లా, ఇంటెలిజెన్స్ అధికారుల పేర్లను ఇమ్రాన్ ఖాన్ ప్రస్తావించారు.

భారత్ నిశ్శబ్ధంగా ఉండాలని బిజెపి కోరుకుంటుంది

- లండన్‌లో రాహుల్‌గాంధీ

లండన్ : భారతదేశం నిశ్శబ్ధంగా ఉండాలని బిజెపి కోరుకుంటుందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. గత కొన్ని రోజులుగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్న ఆయన లండన్‌లో ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ (ఐజెఎ) అధ్యక్షులు డానిష్‌ఖాన్ ఆధ్వర్యాన ఆదివారం జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడారు. 'ది మోడీ క్వశ్చన్' పేరుతో రూపొందించిన బిబిసి డాక్యుమెంటరీని కేంద్ర ప్రభుత్వం నిషేధించడంపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ 'భారత్ నిశ్శబ్ధంగా ఉండాలని అధికారంలో ఉన్న బిజెపి కోరుకుంటుంది. దేశంలో ప్రతిచోటా స్వరం అణిచివేయబడుతుందడానికి ఉదాహరణ బిబిసి డాక్యుమెంటరీ' అని రాహుల్ చెప్పారు. 'ఇప్పుడు బిబిసి అణిచివేతను అనుభవిస్తుండటంతో ఇంగ్లండ్‌లో ఇది వార్తయింది. భారత్‌లో ఇలాంటి మీడియా అణిచివేతలు తొమ్మిదేళ్లుగా జరుగుతున్నాయి' అని తెలిపారు. 'భారత్‌లో జర్నలిస్టులను బెదిరిస్తారు. వారిపై దాడి చేస్తారు. జర్నలిస్టులు ముప్పును ఎదుర్కొంటారు. ప్రభుత్వ పంథాకు అనుగుణంగా ఉన్న జర్నలిస్టులు రివార్డులు అందుకుంటారు' అని రాహుల్ చెప్పారు. 'ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిబిసి నివేదికలు ఇవ్వడం ఆపిస్తే.. దానికి వ్యతిరేకంగా ఉన్న కేసులు అదృశ్యమవుతాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పర్యటనల్లో విమర్శలు చేస్తూ దేశం పరువుతీస్తున్నారన్న ఆరోపణలకు రాహుల్ గాంధీ సమాధానం ఇచ్చారు. 'గత 60 ఏళ్లలో భారత్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు', 'భారతదేశంలో అపరిమితమైన అవినీతి జరిగింది' అంటూ నరేంద్ర మోడీ తన విదేశీ పర్యటనల్లో వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి వ్యాఖ్యలు భారతదేశాన్ని విజయపథంలో నడపడానికి తీవ్రంగా కృషి చేసిన వారందరినీ అవమానపర్చాయని విమర్శించారు. 'విదేశీ పర్యటనల్లో భారత్ పరువు తీసిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడీనే' అని రాహుల్ చెప్పారు. తాను ఎప్పుడూ తన దేశాన్ని కించపరచలేదని, ఎప్పుడూ అలా చేయనని స్పష్టం చేశారు.

త్రిపురలో బిజెపి బరితెగింపు

- పలు జిల్లాల్లో కొనసాగుతున్న దమనకాండ
- మహిళలపైనా దాడులు

చరైలీ అసెంబ్లీ నియోజకవర్గం బ్రజ్‌పూర్‌లో బిజెపి గూండాలు తగల బెట్టిన సిపిఎం కార్యకర్త సంజయ్‌మాలిక్ నివాసం

న్యూఢిల్లీ : త్రిపుర ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచి కొనసాగుతున్న బిజెపి గూండాల హింసాకాండ మరిన్ని జిల్లాలకు విస్తరిస్తోంది. పశ్చిమ త్రిపుర జిల్లా ప్రతాప్‌గఢ్‌లో బిజెపి గూండాల చేతిలో దాడికి గురైన సిపిఎం మహిళా కార్యకర్త పోలీసు స్టేషన్‌కు పరిగెత్తడం ద్వారా ప్రాణాలను కాపాడుకుంది. నాలుగు రోజులుగా గృహాలు, ఆస్తులు, తోటలు తగలబెడుతున్నా, దోపిడీలు చేస్తున్నా ప్రభుత్వం, పోలీసులు చేష్టలుడిగి చూస్తున్నారు. లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ కార్యకర్తలే లక్ష్యంగా ఫలితాలు వెలువడిన 48 గంటల్లోనే దాదాపు 60 మంది ప్రతిపక్ష కార్యకర్తల ఇళ్లకు నిప్పు పెట్టారు. దాదాపు వంద ఇళ్లపై దాడులు చేశారు. ఆవులు, ఇతర పశు సంపద, వాహనాలు సహా పెంపుడు జంతువులు దగ్ధమయ్యాయి. రబ్బరు తోటలతో సహా వ్యవసాయ భూములు దగ్ధమయ్యాయి. పంటలను దోచుకున్నారు. ఉత్తర త్రిపుర జిల్లాలో నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ బిజెపి గూండాలు అరాచకాలకు పాల్పడ్డారు. భద్రత కల్పించాలంటూ స్థానికులు చురైబురిలోని పోలీస్ స్టేషన్‌ను చుట్టుముట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో వైఫల్యం ఉందని అంగీకరించిన పోలీసులు, శాంతిభద్రతలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పునరుద్ధరణకు అందరూ సహకరించాలని నార్త్ జోన్ డిఐజి మంచక్ ఇపర్, జిల్లా పోలీస్ చీఫ్ కిరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

కొనసాగుతున్న దాడులు

బదర్‌ఘాట్‌లో ఇళ్లను శనివారం రాత్రి బిజెపి గూండాలు ధ్వంసం చేశారు. కైలాషహర్‌లోనూ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో గృహిణులు కూడా గాయపడ్డారు. అగర్తలలోని గాంధీగ్రామ్‌లో సిపిఎం కార్యకర్త ఇంటిపై బాంబు దాడి జరిగింది. చాలా చోట్ల పోలీసులు, కేంద్ర బలగాలపైనా బిజెపి దాడులు చేసింది. ఖైర్‌పూర్, బిలాస్‌గఢ్‌లలో పెద్దఎత్తున దాడులు జరిగాయి. లెఫ్ట్ ఫ్రంట్, కాంగ్రెస్ కార్యకర్తల ఇళ్లపై పట్టపగలు దాడులు జరిగాయి. సిపాహిజాల జిల్లా మేలగర్‌లో శుక్రవారం రాత్రి సిపిఎం యువనేత మణిదేవ్ ఇంటిని లూటీ చేసి తగులబెట్టారు. తొలగించిన ఉపాధ్యాయుల ఇళ్లను, సిపిఎం కార్యకర్తలు రతన్ రిషిదాస్, దిపాలి నందిఘోష్‌ల ఇళ్లను దగ్ధం చేశారు.

ఆయిల్ దిగుమతుల్లో రష్యాదే అగ్రస్థానం

న్యూఢిల్లీ : భారత్‌కు ఆయిల్ దిగుమతిదారుల్లో అగ్రస్థానంలో రష్యా నిలిచింది. ఫిబ్రవరి నెలలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పెరిగి.. దిగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఎనర్జీ కార్గో ట్రాకర్ వోర్టెక్సా ప్రకారం, భారతదేశం దిగుమతి చేసుకున్న మొత్తం చమురులో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ సరఫరా చేయడం ద్వారా వరసగా ఐదో నెల అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా నిలిచింది. ఫిబ్రవరి 2022 రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా కేవలం 1 శాతం కన్నా తక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉండేది. ప్రస్తుతం 35 శాతం వాటాతో ఏకంగా రోజుకు 1.62 మిలియన్ బ్యారెళ్లకు పెరిగింది. ప్రస్తుత గణాంకాల ప్రకారం ప్రతిరోజూ రష్యా నుంచి 1.6 మిలియన్లు, ఇరాక్ నుంచి 9,39,921 బ్యారెల్స్, సౌదీ నుంచి 6,47,813 బ్యారెళ్లు, అమెరికా నుంచి 4,04,570 బ్యారెళ్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది.

స్విస్ రాయబారికి భారత్ సమన్లు

ఢిల్లీ : స్విస్ రాయభారిని పిలిపించి నిరసన తెలియసేసినట్లు భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయం వద్ద భారత దేశానికి వ్యతిరేకంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టర్లు ప్రదర్శించారని పేర్కొంది. భారతదేశ అభ్యంతరాలను స్విట్జర్లాండ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రాయభారి వివరించారని తెలిపింది.

తమిళనాడు సెంట్రల్ యూనివర్శిటీ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఘనవిజయం

చెన్నై : సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ తమిళనాడు (సియుటిఎన్) విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ ఘనవిజయం సాధించింది. అధ్యక్షురాలిగా గుణ నందిని, వైస్ ప్రెసిడెంట్‌గా ప్రకతీష్ మారన్, కార్యదర్శిగా ఆసియా సైనూప్, సౌమ్య మోల్ సంయుక్త కార్యదర్శిగా గెలుపొందారు. యూనివర్శిటీలోని ఎస్‌ఎఫ్‌ఐ యూనిట్ అధ్యక్షురాలు ఆసియా యూనియన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. భారీ విజయం సాధించిన ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులను కేంద్ర కమిటీ అభినందించింది.

తొందరపాటుతో ముందుకెళ్లలేం

(మొదటి పేజీ తరువాయి)

28 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక సేకరించామని చెప్పారు. డిడిఆర్‌పి సూచనల మేరకు స్కవర్లను వైబ్రో కంప్రక్షన్ చేసి ఇసుకతో నింపుతున్నామని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గతేడాది వరదల వల్ల డయాఫ్రమ్ వాల్‌కి పరీక్షలు నిర్వహించలేకపోయామన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, చీఫ్ ఇంజినీర్ సి.నారాయణరెడ్డి, డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్ ఛైర్మన్ ఎబి.పాండ్య, సభ్యులు డిపి భార్గవ, అనిల్ జైన్, టివిఎన్ఎఆర్.కుమార్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సిఇఒ శివే నందన్‌కుమార్, ప్రొఫెసర్ విఎస్.రాజు, సిఎస్ఎంఎస్ డైరెక్టర్ చిత్ర, మేఘా సంస్థ ప్రతినిధులు ఎం.ముద్దుకృష్ణ, క్రాంతి, రాజేష్, మురళీ పాల్గొన్నారు.

సమాంతర వాల్‌కు నిపుణుల కమిటి గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భారీ వరదలతో దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టులోని డయాఫ్రం వాల్‌కు సమాంతర వాల్ నిర్మించేందుకు నిపుణుల కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2019లో గోదావరి నదికి వచ్చిన భారీవరదలతో డయాఫ్రంవాల్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టు సైట్‌లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమక్షంలో డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ (డిడిఆర్‌పి) సమావేశం ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మొత్తంగా కొత్తగా డయాఫ్రం వాల్‌ను నిర్మించడం లేదా దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు చేసేలా డిడిఆర్‌సి నివేదించింది. కొత్తగా కాకుండా దెబ్బతిన్న డయాఫ్రంవాల్ ప్రాంతంలో సమాంతరంగా కొత్తది నిర్మించి పాత వాటికి కలపాలని పేర్కొంది. మొదట అక్కడ వున్న నీటిని అంతా తొలగించి గుంతలు పడ్డ డయాఫ్రం వాల్ ప్రాంతంలో ఇసుకను నింపాలని సూచించింది. ఇసుకను నింపుతూ వైబ్రో కంప్రస్సర్ ద్వారా డయాఫ్రం వాల్‌ను సెట్‌చేయాలని తెలిపింది. ఇందుకు 45 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా. తక్షణం పనులను చేపట్టి వరదలు వచ్చే జూన్, జూలై నాటికి డయాఫ్రం వాల్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్ననాటి నుండి నత్తనడకన నడుస్తున్న పోలవరం ప్రాజెక్టు ఇకనైనా వేగంపుంజుకుంటుందా అనేది చర్చనీయాంశం అయ్యింది.

లీజు అందని 'బంగారు' రైతులు

(మొదటి పేజీ తరువాయి)

ఉండడంతో రైతులు ఆ భూముల మీద బ్యాంకుల్లో రుణాలు తీసుకునే అవకాశం కూడా లేకుండాపోయింది. ఆ భూముల రైతులకు ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు కూడా పొందే వీలులేకుండా అయింది. కంపెనీలో ఉద్యోగం ఇస్తామని, లీజు చెల్లిస్తామని, గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామని చెప్పడంతోనే కంపెనీకి భూములు ఇచ్చామని, ఇప్పుడు లీజు చెల్లించకపోవడంతో తమకు భూమిపై ఆదాయం లేకుండాపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యక్షంగా 300 మందికి, పరోక్షంగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆ సంస్థలో అప్పట్లో చెప్పింది.

ఆలస్యమైనా చెల్లిస్తాం

గోల్డ్ మైనింగ్ కోసం 1500 ఎకరాలు లీజుకు తీసుకున్నాం. ఇందులో 150 ఎకరాలు ఇప్పటికే కొనుగోలు చేశాం. మరో 200 ఎకరాలు కూడా కొనుగోలు చేయనున్నాం. మిగిలిన 1,150 ఎకరాలూ మా కంపెనీ లీజులోనే ఉన్నాయి. లీజు చెల్లించడం ఆలస్యం కావచ్చు కానీ చెల్లించకుండా ఉండం. తప్పకుండా చెల్లిస్తాం.

- హనుమ ప్రసాద్, సిఇఒ, జియో మైసూర్ కంపెనీ

తక్షణం చెల్లించాలి

లీజుల పేరుతో పరిశ్రమలు రైతులను దగా చేస్తున్నాయి. గోల్డ్ మైనింగ్ పేరుతో రైతులను పంటలు వేసుకోనీయలేదు. లీజు చెల్లించకుండా కంపెనీ తాత్సారం చేస్తోంది. ఉన్నతాధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి. రైతులకు లీజు బకాయిలు తక్షణం చెల్లించే చర్యలు తీసుకోవాలి.

- జి.రామకృష్ణ, ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి

నిరంకుశత్వం వైపు తీసుకెళ్లొద్దు

(మొదటి పేజీ తరువాయి)

నాయకులు సువేందు అధికారి, ముకుల్ రాయ్‌పై ఇడి, సిబిఐ కేసులు నమోదు చేశాయి. వారంతా బిజెపిలో చేరిన తరువాత కేసులు పురోగతి సాధించలేదు. 2014 నుంచి ప్రతిపక్ష నేతలపై దాడులు, కేసులు, అరెస్టులు గణనీయంగా పెరిగాయి. లాలూ ప్రసాద్ యాదవ్ (రాష్ట్రీయ జనతా దళ్), సంజయ్ రావత్ (శివసేన), ఆజం ఖాన్ (సమాజ్‌వాదీ పార్టీ), నవాబ్ మాలిక్, అనిల్ దేశ్‌ముఖ్ (ఎన్‌సిపి), అభిషేక్ బెనర్జీ (టిఎంసి)లపై కేసుల నమోదు, దాడులు జరిగాయి. అనేక సందర్భాల్లో నమోదైన కేసులు, అరెస్టుల సమయాలు ఎన్నికల సమయంలోనూ, రాజకీయ ప్రేరేపితమైనవిగానూ స్పష్టంగా తెలుస్తోంది" అని లేఖలో తెలిపారు.

"ఒక నిర్దిష్ట సంస్థలో పెట్టుబడుల అంశం బహిర్గతం కావడంతో ఎస్‌బిఐ, ఎల్‌ఐసి తమ షేర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.78,000 కోట్లకు పైగా నష్టపోయినట్లు నివేదించబడింది. ప్రజాధనం ప్రమాదంలో ఉన్నప్పటికీ సంస్థ ఆర్థిక అవకతవకలపై దర్యాప్తు చేయడానికి కేంద్ర ఏజెన్సీలను ఎందుకు ముందుకు తీసుకురాలేదు?" అంటూ పేరు ప్రస్తావించకుండా అదానీ కుంభకోణాలపై హిండెన్‌బర్గ్ నివేదికను ప్రస్తావించారు.

రాష్ట్ర పాలనకు విఘాతం కలిగిస్తున్న గవర్నర్ల కార్యాలయాలు

"మన దేశ ఫెడరలిజానికి వ్యతిరేకంగా యుద్ధం జరుగుతున్నట్లుగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా గవర్నర్ల కార్యాలయాలు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ రాష్ట్ర పాలనకు విఘాతం కలిగిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను నిర్వీర్యం చేస్తున్నారు. ఇష్టానుసారం పాలనను అడ్డుకోవడానికి యత్నిస్తున్నారు. తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, పంజాబ్, తెలంగాణ, ఢిల్లీ లెఫ్ట్‌నెంట్ గవర్నర్లు బిజెపియేతర ప్రభుత్వాలు నడుపుతున్న కేంద్రం, రాష్ట్రాల మధ్య విభేదాలకు కేంద్రంగా మారారు." అని పేర్కొన్నారు. తద్వారా సహకార సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్నారని, దీంతో ప్రజలు గవర్నర్ల పాత్రనే ప్రశ్నించడం ప్రారంభించారని తెలిపారు.

కేంద్ర దర్యాప్తు సంస్థలు, గవర్నర్ల వంటి రాజ్యాంగబద్ధమైన పదవులను దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. 2014 నుండి ఈ ఏజెన్సీలను ఉపయోగిస్తున్న తీరు వాటి ప్రతిష్టను దిగజార్చిందని, వాటి స్వయం ప్రతిపత్తి, నిష్పాక్షికత గురించి ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతూనే ఉందని తెలిపారు. "ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టమే అత్యున్నతమైనదని, మీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్న పార్టీకి అనుకూలంగా ఉన్నా ప్రజలు ఇచ్చిన ఆదేశాన్ని గౌరవించాలని" లేఖలో పేర్కొన్నారు.

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000146** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) మెసెర్స్. రాధా మాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, 4-151, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521108. 2) శ్రీ.సుబ్రమణ్యం మాగంటి- సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) శ్రీ.చంద్రమౌళి మాగంటి-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 5) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్- సహ రుణగ్రహీత, 4-151, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణ ఆంధ్రప్రదేశ్-521108. 6) మెసెర్స్. విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.12,00,90,527/- (పన్నెండు కోట్ల తొంభై వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.12,00,90,527/- (పన్నెండు కోట్ల తొంభై వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.
ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, విజయవాడ, మొగల్‌రాజపురం, పిచ్చయ్య వీధి, గాంధీ కాలనీ, లబ్బీపేట, విజయవాడ, రెవెన్యూ వార్డు నం.17, బ్లాక్ నం.21 వద్ద ఉన్న స్థలాలు మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎన్.టి.ఎస్. నం.512 లో డో.నం.40-17-3 కొలిచే ఎకర్ 1.87 1/4 సెంట్లు. (9062 చ.గజాలు. లేదా 7576.58 మీటర్లు.) హద్దులు:
ఉత్తరం: ఎన్.టి.ఎస్.నం.511లో శ్రీ సమినేని వెంకట విష్ణువర్ధనరావు యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తూర్పు: విజయలక్ష్మి బాట్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్వాధీనంలో ఉన్న ఆస్తి, పడమర: వల్లూరు వెంకట సుబ్బారావు యొక్క ఆస్తి.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- అధీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000192** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) మెసెర్స్. కాస్మోస్ రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, 32-8-17 మరియు 17-ఎ, 32-2-6, మధు మహాలక్ష్మి కాంప్లెక్స్, మొగల్ రాజ పురం, విజయవాడ -520010. 2) సుబ్రమణ్యం మాగంటి-రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీ, డో.నం.7, ప్లాట్ నం.ఎ7, 2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018, 5) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 4-151, ఎ పి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108, 6) మెసెర్స్. లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి.7) రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.4, 151, కరెన్సీ నగర్, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, విజయవాడ-521108, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.15,50,14,224/- (పదిహేను కోట్ల యాభై లక్షల పద్నాలుగు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.15,50,14,224/- (పదిహేను కోట్ల యాభై లక్షల పద్నాలుగు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.
ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, విజయవాడ తాలూక, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గుణదల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల గ్రామం వద్ద ఉన్న ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం కొలిచే 6707.65 చ.గజాలు. వైఆర్‌డిఎస్ బేరింగ్ ప్లాట్ నం.87, ఎస్.నం.472/3 మరియు 473లో కుదించబడిన హద్దులు: ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: పెయింట్ ఫ్యాక్టరీ ఆస్తి, తూర్పు: మిత్రా ఏజెన్సీ వర్క్‌షాప్, పడమర: శ్రీధర్ ఇంజనీరింగ్ అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- అధీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం.** TNCHCHC000193 పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 2) సుబ్రమణ్యం మాగంటి-రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) మెసెర్స్. కాస్మోస్ రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్-రుణగ్రహీత, 32-8-17 మరియు 17-ఎ, 32-2-6, మధు మహాలక్ష్మి కాంప్లెక్స్, మొగల్ రాజ పురం, విజయవాడ -520010. 4) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీ, డో.నం.7, ప్లాట్ నం.ఎ7, 2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018, 5) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 4-151, ఎ పి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108, 6) మెసెర్స్. లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.164, 1వ వీధి, ప్రసాదంపాడు, ఎన్‌హెచ్-5, మధురవాడ, విశాఖపట్నం-530041, ఆంధ్రప్రదేశ్. 7) రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.4, 151, కరెన్సీ నగర్, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, విజయవాడ-521108, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.10,21,65,421/- (పది కోట్ల ఇరవై ఒక లక్షా అరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఒక రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.10,21,65,421/- (పది కోట్ల ఇరవై ఒక లక్షా అరవై ఐదు వేల నాలుగు వందల ఇరవై ఒక రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.
ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, విజయవాడ తాలూక, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గుణదల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల గ్రామం వద్ద ఉన్న ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం కొలిచే 6707.65 చ.గజాలు. వైఆర్‌డిఎస్ బేరింగ్ ప్లాట్ నం.87, ఎస్.నం.472/3 మరియు 473లో కుదించబడిన హద్దులు: ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: పెయింట్ ఫ్యాక్టరీ ఆస్తి, తూర్పు: మిత్రా ఏజెన్సీ వర్క్‌షాప్, పడమర: శ్రీధర్ ఇంజనీరింగ్ అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- అధీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ కి ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానాక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవా-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత నోటీసు

అనుబంధం IV స్వాధీనతా నోటీసు రూల్ 8(1) చూడండి

ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ మెసెర్స్ హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారులు 02.08.2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోన్ ఎకౌంట్ నం. TNCHCHC000194** పిలువబడిన దరఖాస్తుదారులు మరియు సహ రుణగ్రహీతలు 1) శ్రీ. మధుసూధన శర్మ మాగంటి-రుణగ్రహీత, 60-4-4, 1వ లైన్, సిద్దార్థ ఆర్ట్స్ కాలేజీ ప్రక్కన, సిద్దార్థ నగర్, విజయవాడ అర్బన్, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520010 2) శ్రీ.ఎమ్.వి. శ్రీనివాస్-సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 3) సుబ్రమణ్యం మాగంటి- సహ రుణగ్రహీత, 40-15-8/2, నందమూరి వారి వీధి, బృందావన్ కాలనీ, వెంకటేశ్వరపురం, లబ్బీపేట- విజయవాడ 520010, కృష్ణాజిల్లా, ఎ.పి. 4) మెసెర్స్. కాస్మోస్ రబ్బర్ (ఆంధ్రా) ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 32-8-17 మరియు 17-ఎ, 32-2-6, మధు మహాలక్ష్మి కాంప్లెక్స్, మొగల్ రాజ పురం, విజయవాడ -520010. 5) మెసెర్స్. రాధాకృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీ, డో.నం.7, ప్లాట్ నం.ఎ7, 2-ఎ5, సనత్‌నగర్ మెయిన్ రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్-500018, 6) మెసెర్స్. కృష్ణప్రియ ఆటోమొబైల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, 4-151, ఎ పి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108, 7) మెసెర్స్. లీలా కృష్ణ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.164, 1వ వీధి, ప్రసాదంపాడు, ఎన్‌హెచ్-5, మధురవాడ, విశాఖపట్నం-530041, ఆంధ్రప్రదేశ్. 8) రాధామాధవ్ ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్-సహ రుణగ్రహీత, నం.4, 151, కరెన్సీ నగర్, ఎపి సీడ్స్ కార్పొరేషన్ ప్రక్కన, ఎన్‌హెచ్-5, ప్రసాదంపాడు, విజయవాడ-521108, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది 02.08.2022న వివరించిన మొత్తం చెల్లిండానికి నోటీసులో ఉన్న బకాయి రూ.10,20,41,235/- (పది కోట్ల ఇరవై లక్షల నలభై ఒక వేల రెండు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 నాటికి పేర్కొన్న నోటీసు నుండి 60 రోజులలోపు చెల్లించాలని తెలియజేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా ఆర్/డబ్ల్యూ రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్షన్ 13(4) కింద అతనికి అందించబడిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని 1 మార్చి, 2023న స్వాధీనం చేసుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు, ఆస్తితో ఏవైనా లావాదేవీలు మెసెర్స్. హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి పేర్కొన్న మొత్తం రూ.10,20,41,235/- (పది కోట్ల ఇరవై లక్షల నలభై ఒక వేల రెండు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) 2 అగస్ట్, 2022 మరియు వడ్డీ మరియు ఖర్చులతో సహా చెల్లించి జరుపవలెను.
సెక్యూర్డు అసెట్ విడిపించుకోవడానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8 యొక్క నియమాల క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు శ్రద్ధను కోరుతున్నారు.
ఆస్తి యొక్క షెడ్యూల్:
కృష్ణాజిల్లా, విజయవాడ తాలూక, విజయవాడ తూర్పు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని గుణదల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, గుణదల గ్రామం వద్ద ఉన్న ఆ ముక్క మరియు పార్శిల్ స్థలం కొలిచే 6707.65 చ.గజాలు. వైఆర్‌డిఎస్ బేరింగ్ ప్లాట్ నం.87, ఎస్.నం.472/3 మరియు 473లో కుదించబడిన హద్దులు: ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: పెయింట్ ఫ్యాక్టరీ ఆస్తి, తూర్పు: మిత్రా ఏజెన్సీ వర్క్‌షాప్, పడమర: శ్రీధర్ ఇంజనీరింగ్ అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్.

ప్రదేశం: విజయవాడ,
తేది:04.03.2023
సం/- అధీకృత అధికారి,
మెసెర్స్.హిందూజా లైల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. తరపున

మీకోసం

ములక్కాయలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే వాటిని ఒకవైపు నీటిలో ముంచి వుంచాలి.

జీవన సౌరభం

నిన్నటి గురించి బాధపడకుండా, రేపటి గురించి ఆలోచించ గలిగిన వ్యక్తికి విజయం అందినట్లే.

విద్యుత్ పొదుపు - భవితకు మదుపు

బాలల్లారా రారండీ
పిల్లల్లారా రారండీ
విద్యుత్ ఆదా గురించి
వివరిస్తా వినరండీ

అవసరమైనప్పుడే
ఫ్యాన్‌లు, లైటులు వేద్దాం
కరెంట్ పొదుపుగ వాడి
వృధానూ అరికడదాం

విద్యుత్ పొదుపన్నదీ
ఇంటినుండే మొదలెడదాం
అందరికాదర్శంగా
మనమంతా నిలుద్దాం

టంగస్టన్ బల్బులను
వాడుటనూ ఆపేద్దాం
యల్.ఈ.డి. బల్బుల
వినియోగాన్ని మొదలెడదాం

విద్యుత్ పొదుపుగ వాడితె
'ఆదా' నూ చేసినట్లే

విద్యుత్తును పరోక్షంగా
ఉత్పత్తి చేసినట్లే

సోలార్, వాయు విద్యుత్తును
విరివిగ వినియోగిద్దాం
సంప్రదాయ ఇంధనాల్ని
క్రమంగాను తగ్గిద్దాం

వివిధ సాధనాల ద్వారా
పొదుపు గూర్చి చెబుదాము
పాటలు, కథలు ద్వారా
అవగాహన పెంచుదాము

విద్యుత్ ఆదా చేయుటను
ఆచరించి చూపుదము
దేశప్రగతికందరమూ
మనవంతుగ తోడ్పడుదాం

- రావిపల్లి వాసుదేవరావు
94417 13136



తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏంటో గుర్తించండి.

నేను గీసిన బొమ్మ

ఉప్పాడ లిఖిత,
3వ తరగతి,
ప్రాథమిక పాఠశాల,
రైల్వే న్యూ కాలనీ,
విశాఖపట్నం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బాధ్యతల బరువు అందరూ మోయాలి!

మగువా మగువా లోకానికి తెలుసా నీ విలువా..
మగువా మగువా నీ సహనానికి సరిహద్దులు కలవా..
అటు ఇటు అన్నింటా, నువ్వే జగమంతా
పరుగులు తీస్తావు ఇంటా బయట...
అలుపని రవ్వంత అననే అనవంట...

వెలుగులు పూస్తావు వెళ్లే దారంత... అనే పాటలో స్త్రీ ఔన్నత్యం, త్యాగం, కష్టం, శ్రమ అంతా కనిపిస్తుంది. ఇటువంటి పాటలు అందరి హృదయాలనూ కదిలిస్తాయి. ఆలోచింపజేస్తాయి. మొదటి నుంచి సమాజంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు లోనౌతూ వచ్చింది. యాభై ఏళ్ల క్రితం అమ్మమ్మలు, నానమ్మలు ఇళ్లకే పరిమితి అయ్యారు. ఇంటిని చక్కబెడుతూనే పిల్లల్ని, భర్తని, పెద్దల్ని , బంధువులను చూసుకుంటూ ఉండేవారు. జనరేషన్ మారుతున్న కొద్దీ అమ్మాయిలను చదివించారు. ఉద్యోగాలు చేయిస్తున్నారు. ఈ క్రమంలో మహిళలు వ్యక్తిగతంగా అభివృద్ధి అవుతున్నా... కుటుంబ బాధ్యతలు మాత్రం తగ్గలేదు. దాంతో వారిపై ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. కుటుంబంలో, సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలకు కుటుంబసభ్యులు, సమాజం, ప్రభుత్వాలు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. అందరి కోసం నిత్యం ఆలోచించే, శ్రమించే మహిళలకు 'మేమున్నాం' అంటూ భోరసా ఇవ్వాలి. అప్పుడే మహిళా దినోత్సవ సంబరాలకు అర్థం ఉంటుంది.



ఆధునిక కాలంలో కుటుంబ అవసరాల రీత్యా ఇప్పుడు అమ్మాయిలు ఉద్యోగాలు చేస్తున్నారు. విద్య, రాజకీయాల్లో, క్రీడలు, విజ్ఞానం, కళలు, సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నారు. రకరకాల నైపుణాల్లో ముందున్నా సమాజంలో వారిపై ఉన్న చూపు పోలేదు. 'ఇంటి పని భార్య/ కోడలు/ అమ్మే చేయాలి' అన్న ఆలోచన మాత్రం మారలేదు. పిల్లల్ని కనడం దగ్గర నుంచి స్కూలుకు వెళ్లే వరకూ ఆ బిడ్డకు సపర్యలు చేస్తూనే ఉంటుంది. ఏదైనా ఒంట్లో బాగోకపోతే ఆ బిడ్డను తీసుకు ఆసుపత్రికి తీసుకెళ్లే బాధ్యత కూడా తనే చేస్తుంది. పిల్లల్ని స్కూలుకు తీసుకెళ్లి, తీసుకురావడం కోసమే ఎక్కువ మంది తల్లులు తమ కెరీర్ మీద దృష్టి పెట్టడం లేదని సర్వేలు వెల్లడించాయి. ఈ క్రమంలో వారు ఏ ఇతర ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నా కుటుంబ ఆర్థిక, అనారోగ్య సమస్యలు మొత్తం తనపై పడుతున్నాయి. దాంతో మానసిక రుగ్మతలు తలెత్తుతాయి. రుతుక్రమం మీద ప్రభావం చూపుతున్నాయి. హార్మోన్ల విడుదల్లో లోపం ఏర్పడి చికాకులు, కోపం తరచూ వస్తుంటాయి. వీటన్నిటిని తట్టుకుంటూ, సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు వెళుతున్నారు. ఉద్యోగం చేసే మహిళల ఇళ్లకు బంధువులు వచ్చినప్పుడు ముందు ఆమె సెలవు పెట్టాలి. ఇంట్లో అత్త, మామ, భర్త అనారోగ్యానికి గురైనప్పుడు దగ్గరుండి మర్యాదలు చేయాలి. అందుకే అత్తింటి, పుట్టింటి వారి ఆలోచన ధోరణుల్లోనూ మార్పు రావాలి. పండగలు, శుభాకార్యాలకు వెళ్లినప్పుడు పని మొత్తం ఆ ఇంటి కోడలు/ కూతురు మీదకు వదిలేయకుండా వంట పనిలో సహాయం చేయాలి. ఆమెతో ఉండి ఇంటి పనిలో భాగం అవ్వాలి. అప్పుడే తోటి ఆడవారి పట్ల సదాభిప్రాయం ఏర్పడుతుంది.ముందు జీవిత భాగస్వామి ఆమెకు తోడుగా నిలబడాలి. నిత్యం ఆమెను అర్థం చేసుకుని 'నేనున్నాను' అనే ధైర్యం ఇవ్వాలి. నీవు తక్కువ అనే ఆత్మన్యూనత భావం కలగకుండా ఇద్దరమూ సమానమే అనే నమ్మకాన్ని కలిగించాలి. ఆమె ఆరోగ్యం పట్లా శ్రద్ధ కనబరచాలి. ఇంటి బాధ్యతలను పంచుకోవాలి. పిల్లలు, బంధువుల ముందు ఆమె అభిప్రాయాలకు, అనుభూతలకు గౌరవం ఇవ్వాలి. అప్పుడే సమాజంలోనూ మార్పు వస్తుంది.

ఉద్యోగం చేసే చోటా ...

ఓ వైపు ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఉన్నా కూడా ఎన్నో సమస్యలు వస్తూ ఉంటాయి. పై అధికారుల ఒత్తిళ్లు, తోటి ఉద్యోగులతో పని వ్యవహారంలో తేడాలు ఉంటూనే ఉంటాయి. వీటన్నిటిని దాటుకుంటూ ఆమె ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. అటు పై అధికారుల అసహనం, ఇంట్లో పనిఒత్తిళ్ల మధ్య సరిగ్గా తినకా ఉరుకులు పరుగులతో ఆఫీసులకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా, పోషకాహారం అందించేలా సంస్థలు బాధ్యత తీసుకోవాలి. వారి భద్రత విషయంలో ఉన్నత అధికారుల ప్రత్యేక చొరవ చూపాలి. 'మహిళలు ఆర్థికంగా, స్వశక్తితో ఎదగాలి' అనే సూక్తులు వల్లించకుండా వారికి పనిలో ఆ ప్రోత్సాహం ఇవ్వాలి. ఎటువంటి బాధలో ఉన్నారో గ్రహించి సెలవుల విషయంలో వెసులబాటు ఉండాలి. మహిళ భద్రత కోసం చట్టాలు ఉన్నట్లే ఉద్యోగం చేస్తున్న మహిళలకు ప్రత్యేక చట్టాలు, భరోసా కల్పించాలి.

ఇంటి పనిని సామాజిక పనిగా గుర్తించాలి

ముందు ఇంటి పనిని సామాజిక పనిగా ప్రభుత్వాలు గుర్తించాలి. అప్పుడే ఆడవాళ్లు చేసే పనికి గౌరవం పెరుగుతుంది. అంతేకాదు ఇంటి ఆదాయంలోనూ ఆమెకు భాగం ఉండాలి. వివాహం అయిన ప్రతి అమ్మాయికీ ఈ భరోసా కల్పించాలి. ప్రభుత్వ పథకాలకు ఖర్చు పెట్టినట్లుగా సమానత్వం మీద టి.వి. పత్రికల్లో అధికారుల ప్రచారాలూ ఉండాలి. కల్చరల్ ప్రోగ్రాం అప్పుడే మహిళల శ్రమకు గుర్తింపు ఉంటుంది.

- జి. జ్యోష్న,
సేఫ్ సంస్థ ప్రెసిడెంట్, విజయవాడ.

కలిసి పని చేసుకోవాలి

మారుతున్న కాలంలో భార్యభర్తలు ఇద్దరూ పని చేయాలి. లేకపోతే పిల్లలను చదివించలేం. వారికి మంచి భవిష్యత్తు ఇవ్వలేం. అందుకే ఆడవాళ్లు బయటకు వచ్చి పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఇంటి పనిని భర్త చేయాలి. కాని చాలామంది మగవాళ్లు అది ఆడవాళ్ల పనిగానే చూస్తున్నారు. ఈ ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి. పిల్లలను చదివించడం, పెంచే బాధ్యత కూడా ఎక్కువగా ఆడవాళ్ల మీదకు నెడుతున్నారు. దీంతో వారిపై మరింత ఒత్తిడి పడుతుంది. అంతేకాకుండా ఆమె తీసుకొచ్చే జీతానికి అసలు విలువ ఇవ్వరు. ఇది చాలా తప్పు. ఇంట్లోనే సమానత్వం మొదలవ్వాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది.

- ఉమా నూతక్కి, ఎల్ఐసి ఉద్యోగి

వెండితెరపై ప్రేమ పేరిట ఉన్మాదం

ఒక సినిమాలో బస్టాప్‌లో ఓ అమ్మాయిని చూసిన హీరో ఆమెను ఎలాగైనా ప్రేమించాలనుకుంటాడు. ఆమె ఎక్కడికి వెళితే అక్కడికి వెంటపడతాడు. డాన్సు క్లాసులు, యోగా క్లాసులు, మెడికల్ షాపులు ఇలా ఒకటేమిటి ఆమె ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమయ్యేవాడు. ప్రేమ కోసం తపన పడుతున్న అతడిని తెగ అభిమానించేస్తారు సదరు ప్రేక్షకులు.

ఇంకో సినిమాలో కాలేజీలో ఓ ప్రేమకథ మొదలవుతుంది. అమ్మాయి అబ్బాయి వైపు కన్నెత్తి చూడదు. అయినా ఆ అమ్మాయంటే ఆ అబ్బాయికి విపరీతమైన ప్రేమ. ఎలాగైనా ఆమెను తన దారిలోకి తెచ్చుకోవాలనుకుని ఎన్నో ఎత్తులు వేస్తాడు. అవన్నీ చూసే వాళ్లకు గొప్ప సంతోషాన్నిస్తాయి.

మరొక సినిమాలో ఇద్దరు స్నేహితులు ఒకే అమ్మాయిని ప్రేమిస్తారు. 'నాకంటే నాకు ఆ అమ్మాయి దక్కాల'ని అప్పటి వరకు ఉన్న స్నేహాన్ని పక్కనబెట్టి ఒకరంటే ఒకరికి పడకుండా తిరుగుతుంటారు. ఈర్ష్య, కోపం, మోసం వంటివన్నీ వారి స్నేహాన్ని కలుషితం చేస్తాయి.

ఇలా సినిమాల్లో ప్రేమ పేరుతో ఆడపిల్లలను వేధించడం హీరోయిజంగా చూపించే దర్శక, నిర్మాతలకు కొదవలేదు. పాత సినిమాల నుండి ఇప్పటి సినిమాల వరకు ఇదే ధోరణి. అయితే అప్పట్లో హీరో, హీరోయిన్ల ప్రేమను కొంత సాత్వికంగా, ఒకరి అభిప్రాయాలకు మరొకరు గౌరవించుకున్నట్లు చూపిస్తే.. ఇప్పుడు మాత్రం హింసాత్మకంగా చూపిస్తున్నారు. 'మురారి' 'ఆర్య', 'ఆర్య-2', 'ఇడియట్', 'నిన్నుకోరి', 'జల్సా', 'జులాయి' ఒకటా, రెండా ఇలా చెప్పుకుంటూ పోతే ఈ జాబితా పెద్దదే. ఇటీవల వచ్చిన 'పుష్ప' సినిమాలోనైతే డబ్బులిస్తే అమ్మాయి ఏదైనా చేస్తుందని కూడా చూపించారు.

హీరోని ప్రేమించడం లేదని హీరోయిన్ చెప్పినా అతను వదలకుండా వెంటపడడం హీరోయిజంగా చూసిన ప్రేక్షకుడు తన నిజజీవితంలో కూడా అలాగే ఫీలవుతాడు. ఎవరైనా అమ్మాయి అతన్ని నిర్లక్ష్యం చేసినప్పుడు తన అభిమాన హీరో ఫలానా సినిమాలో హీరోయిన్‌ను లొంగదీసుకోవడానికి ఏం చేశాడో తను అలా చేయడానికి సిద్ధమౌతాడు.

నేడు వస్తున్న సినిమాల్లో ప్రేమ పేరుతో అమ్మాయిలను వేధించడంతో పాటు మితిమీరిన హింస కూడా చూపిస్తున్నారు. గుట్టలు, గుట్టలుగా మనుషులను నరికేయడం.. లారీల్లో.. రైళ్లల్లో వందలకొద్దీ శవాలు, కత్తులు, కటార్లు, గొడ్డళ్లు, గునపాలు ఇలా రకరకాల ఆయుధాలతో సులభంగా హత్యలు, కిడ్నాప్‌లు చేయడం, మందుకొడితే బాగా మాట్లాడవచ్చు.. ఎవరినైనా ఎదిరించొచ్చు అన్నట్లుగా చూపించడం, అమ్మాయి తల్లిదండ్రులను జోకర్‌లుగా.. అబ్బాయి తల్లిదండ్రులను ఏమీ పట్టనివారుగా చూపిస్తున్నారు.

అమ్మాయిని తనవైపు తిప్పుకోవడానికి హీరో చెప్పే డైలాగుల్లో బాగా పాపులర్ అయినవి ఒకసారి చూద్దాం. 'నువ్వు చూసినా.. చూడకపోయినా.. నేను చూస్తూనే ఉంటాను..', 'నువ్వు ప్రేమించినా.. ప్రేమించకపోయినా నేను ప్రేమిస్తూనే ఉంటాను..'. 'నన్ను ప్రేమించకపోయినా పరవాలేదు.. నా ప్రేమను ఫీలవ్వు..' అమ్మాయిని ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టిన హీరో 'నా విజయం ఇప్పుడే మొదలైంది..' అంటూ చెప్పే డైలాగులు సినిమాల్లో బాగానే ఉంటాయి. అదే నిజజీవితంలో ఒక అమ్మాయికి ఆ పరిస్థితి ఎదురైతే ఎంత బాధ అనుభవిస్తుంది? బయట తిరగాలంటే ఎంత భయపడుతుంది? స్కూల్లో, కాలేజీల్లో ప్రేమ పేరుతో ఎదురయ్యే వేధింపులు తట్టుకోలేక ఎంతమంది ఆడపిల్లలు మధ్యలోనే చదువు ఆపేస్తున్నారు.. ఎంతమంది తమను తాము హింసించుకుంటూ ప్రాణాలమీదికి తెచ్చుకుంటున్నారు..

సమాజం మీద సినిమా చూపించే ప్రభావం అంతాఇంతా కాదు.. కానీ సినిమాల్లో కొత్తగా ఏం చూపించడం లేదు.. సమాజంలో జరుగుతున్నది అదే.. అని చాలామంది వాదిస్తారు.. సినిమా వేరు.. సమాజం వేరు కాదు.. సినిమాల్లో ఎదురయ్యే ప్రతి పాత్ర సమాజంలో పరిచయమైనదే.. ముఖ్యంగా ప్రేమ, పెళ్లి విషయంలో సినిమా సమాజాన్ని చాలా ప్రభావితం చేస్తుంది. ఆ ప్రేమను హింసాత్మకంగా వేధింపులకు పరాకాష్టగా చూపించినంత కాలం ప్రేమ పేరుతో జరిగే యాసిడ్ దాడులు, హత్యలు, కిడ్నాప్‌లు ఆగవు..

ప్రేమంటే ఒకరిపై ఒకరికి కలిగే ఆకర్షణ కాదు.. ప్రేమంటే ఒకరంటే ఒకరికి ఏర్పడ్డ గౌరవం, అభిమానం. ప్రేమించిన వారి కోసం త్యాగాలు చేయక్కర్లేదు.. వారిని బాధపెట్టకుండా ఉంటే చాలు. ఈ విషయాన్ని మర్చి ప్రేమించడం కోసం ప్రియురాళ్లను వెంటపడి వేధించడం, పెళ్లికి నిరాకరిస్తే కిడ్నాప్‌లు చేయడం, బలవంతంగా పెళ్లి చేసుకోవడం, హత్యలు చేయడం, ఆత్మహత్యలు చేసుకోవడం హీరోయిజంగా చూపించడం సమాజానికి ఎంతమాత్రమూ మంచిది కాదు.

భావోద్వేగ.. బైబై!

- ఎగ్జిబిషన్ మ్యాచ్‌తో సానియా వీడ్కోలు
- సానియా నామస్మరణతో మార్మోగిన ఎల్బీ స్టేడియం
- తరలివచ్చిన సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు

హైదరాబాద్ : 20 ఏండ్ల కిందట వర్ధమాన క్రీడాకారిణిగా ఎక్కడ తన ప్రయాణం మొదలైందో..తిరుగులేని క్రీడా దిగ్గజంగా అదే చోట ఆటకు వీడ్కోలు పలికింది సానియా మీర్జా. 2002 జాతీయ క్రీడల్లో తొలి పతకం, 2004లో డబ్ల్యూటీఏ తొలి టైటిల్ (హైదరాబాద్ ఓపెన్)ను ఎల్బీ టెన్నిస్ స్టేడియంలోనే అందుకున్న సానియా మీర్జా.. రెండు దశాబ్దాల అనంతరం అదే స్టేడియంలో కెరీర్ చివరి మ్యాచ్ ఆడేసింది. ప్రొఫెషనల్ కెరీర్‌లో తన చిరకాల స్నేహితులతో కలిసి మహిళల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడిన సానియా మీర్జా ' మరెంతో మంది సానియా మీర్జాలు తయారు చేస్తాననే' సంకల్పంతో టెన్నిస్ కెరీర్‌ను భావోద్వేగంగా ముగించింది.

వన్నె తగ్గని ఆట :

గత నెల దుబాయ్ ఓపెన్‌తో ప్రొఫెషనల్ కెరీర్‌ను ముగించిన సానియా మీర్జా.. కుటుంబ సభ్యులు, అభిమానుల సమక్షంలో చివరగా ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రాకెట్ పట్టుకుంది. ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్, బెతానిలు జోడీగా.. సానియా మీర్జా, ఇవాన్ డోడిగ్‌లతో పోటీపడ్డాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రియ భాగస్వామి రోహన్ బోపన్నతో కలిసి సానియా మీర్జా అలరించింది. ఇవాన్ డోడిగ్,బెతాని జోడీతో పోటీపడింది. అభిమానుల నడుమ ఆడిన కెరీర్ చివరి రెండు మ్యాచుల్లోనూ సానియా మీర్జా విజయాలు సాధించింది. వీడ్కోలు పలికినా...సానియా మీర్జా ఆటలో పస తగ్గలేదు. తనదైన ట్రేడ్‌మార్క్ ఫోర్‌హ్యాండ్ రిటర్న్‌లు, నెట్ దగ్గర తెలివైన డ్రాప్స్, చురుకైన కదలికలతో సానియా మీర్జా కట్టిపడేసింది.

సానియా నామస్మరణ : ఎల్బీ టెన్నిస్ స్టేడియంలో ఆదివారం మరుపురాని ఘట్టం. హైదరాబాదీ, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ సానియా మీర్జా వీడ్కోలు ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చారు. సానియా మీర్జా ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పోటీపడుతుండగా, సానియా మీర్జా మాట్లాడుతుండగా.. స్టేడియం మొత్తం సానియా.. సానియా.. సానియా అంటూ సానియా మీర్జా నామస్మరణతో మార్మోగిపోయింది. సచిన్ టెండూల్కర్ వీడ్కోలు టెస్టులో వాంఖడే కనిపించిన వాతావరణం ఆదివారం సానియా మీర్జా వీడ్కోలు మ్యాచ్ సందర్భంగా ఎల్బీ టెన్నిస్ స్టేడియంలో నెలకొంది. వీడ్కోలు మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు స్టేడియానికి వచ్చిన కొందరు మహిళా అభిమానులు దిగ్గజం యువతకు అందించిన స్ఫూర్తిని గురించి మాట్లాడుతూ.. భావోద్వేగంతో కంటతడి పెట్టడం కనిపించింది.

తరలివచ్చిన ప్రముఖులు :

సానియా మీర్జా కెరీర్ చివరి మ్యాచ్‌కు సినీ, క్రీడా, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఆదివారం ఎల్బీ స్టేడియానికి తరలి వచ్చారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజుజు (గతంలో క్రీడా శాఖ మంత్రిగా పని చేశారు), తెలంగాణ రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, వి. శ్రీనివాస్ గౌడ్, శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్, క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌లు వీడ్కోలు మ్యాచ్ సందర్భంగా సానియా మీర్జాకు అభినందనలు తెలిపారు. మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రాకెట్ పట్టి సానియాను ఢీకొట్టి అభిమానులను అలరించాడు. భారత మాజీ కెప్టెన్, సానియా మీర్జా చెల్లెలు ఆనం మీర్జా మామ మహ్మద్ అజహరుద్దీన్, చాముండేశ్వరినాథ్‌లూ వీడ్కోలు మ్యాచ్‌కు హాజరయ్యారు. యువ సినీ నటుడు దుల్కర్ సల్మాన్, బాలీవుడ్ గాయకుడు కూడా ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను వీక్షించారు. సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా, తల్లి నసీమా, చెల్లెలు ఆనం మీర్జా, చెల్లెలు భర్త అసద్‌లు ఎగ్జిబిషన్ మ్యాచ్‌కు హాజరయ్యారు.

ఆమె కెరీర్ స్ఫూర్తిదాయకం :

సానియా మీర్జా వీడ్కోలు మ్యాచ్‌కు వచ్చిన కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు.. స్పోర్ట్స్ లెజెండ్‌ను కొనియాడాడు. ' సానియా మీర్జా కెరీర్ స్ఫూర్తిదాయకం. ఆమె కెరీర్ చివరి మ్యాచ్ చూసేందుకు ఇక్కడికి వచ్చాను. స్టేడియానికి తరలి వచ్చిన అభిమానులతో ఆమె యువతలో ఎంత స్ఫూర్తి నింపిందనే విషయం అర్థమవుతుంది. గతంలో క్రీడా మంత్రిగా ఉన్నప్పుడు సానియా మీర్జాతో ఎప్పుడూ మాట్లాడేవాడిని. సానియా మీర్జా సాధించిన విజయాలు, ఘనతలు టెన్నిస్ క్రీడాకారులతో పాటు యావత్ భారత క్రీడా రంగానికే గర్వకారణం' అని కిరణ్ రిజుజు అన్నారు.

మరో సానియాను తయారు చేస్తా!

'కెరీర్ చివరి మ్యాచ్‌ను ఇలా మీ అందరి ముందు ఆడనుండటం ఎంతో సంతోషంగా ఉంది. 20 ఏండ్లు భారత్‌కు ప్రాతినిథ్యం వహించటమే నాకు అతి గొప్ప గౌరవం. ఇంత గొప్పగా వీడ్కోలు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. ఇంతకంటే మంచి వీడ్కోలు ఉండదు. నా ప్రయాణం ఇక్కడే 2002 జాతీయ క్రీడల పతకంతో మొదలైంది. 2004లో డబ్ల్యూటీఏ హైదరాబాద్ ఓపెన్ టైటిల్ ఇక్కడే సాధించాను. ఎవరో చెప్పినట్టు, నాది ఒక్క చేతి ప్రయాణం. సుదీర్ఘకాలం భారత్‌కు ఆడినందుకు గర్వపడుతున్నాను. నాపై నమ్మకం ఉంచి, ప్రోత్సహించిన తల్లిదండ్రులు ఉండటం నా అదృష్టం. ఆటకు దూరం కాబోతున్నాను. కానీ నేను తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)తో కలిసి మరో సానియా మీర్జాను తయారు చేసేందుకు కృషి చేస్తాను. నిజానికి మనకు ఒక సానియా కాదు.. ఎంతో మంది సానియాలు కావాలి. అందుకోసం కచ్చితంగా పని చేస్తాను. ఇవి ఆనందబాష్పాలు, మిమ్మల్ని (అభిమానులు) అందరికీ మిస్ అవుతాను. అందరికీ థ్యాంక్యూ'

సానియా మీర్జా

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68